# తాతయ్య చెప్పిన కథలు



for more books visit
www.greatertelugu.org

# ఒక చిన్నమాట

## డియర్ రీడర్స్!

కథలు అనగానే చెవికోసుకుని మరీ వినేవారుండారంటే అతిశయోక్తి కాదు. యీ కథలనేవి ముఖ్యంగా పిల్లల్లో ఉత్సాహాన్ని, చురుకుదనాన్ని కలిగించి వాళ్ళ మెదడు షార్ప్‌గా పనిచేయడానికి దోహదపడతాయి. అందుకే పాఠశాలలో టీచర్స్ స్టూడెంట్స్‌కి ఉదాహరణలేమైనా చెప్పదల్చుకుంటే కథల రూపంలోనే ఎక్కువగా చెబుతుంటారు. దాంతో వారిలో జ్ఞాపక శక్తి పెరిగి తెలివితేటలు చురుగ్గా వస్తాయి.

ఇంటి దగ్గర తాతయ్య, నాన్నమ్మలు కథలు చెప్పేరోజులు ప్రస్తుత జనరేషన్‌లో మచ్చుకైనా ఎక్కడా కన్పించడం లేదు ఏ ఇంట్లో చూసినా టి.వి. సీరియల్, సి.డి సిన్మాలు, ఆఫీసు ఫైళ్ళ హడావుడే తప్ప పిల్లల కోసం కాస్త టైం కేటాయించి, వారిలో పఠనా శక్తిని పెంచడానికి కథలు చెప్పే అలవాటు ఎవరూ చేయట్లేదు. ఎవరి బిజీ పనులు వారికి వుండటంతో ప్రైవేటు, ట్యూషన్స్ చెప్పిస్తూ కాలం గడిపేస్తున్నారు. కథలు చెప్పడం ద్వారా పిల్లలకు చేరువై తమ ప్రేమవాత్సల్యాలను అందించగలన్న సంగతిని గ్రహించలేక పోతున్నారు.

ఒక విధంగా చెప్పాలంటే కథ చెప్పడం నిజంగా ఓ అద్భుతమైన కళ, ఎక్కడెక్కడో విన్న కథలు, మనకి మనం అప్పటికప్పుడు సృష్టించి చెప్పే కల్పిత కథలు ప్రతీదీ పిల్లల్ని ఇట్టే ఆకట్టుకుంటాయి. మనిషి జీవితంలో ఎదురయ్యే ఎన్నో మజిలీలను కథలుగా మార్చుకోవచ్చు. మరి పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి నేను రచించిన కథలను చదివి ఎప్పటికప్పుడు మీ అమూల్యమైన అభిప్రాయాల ద్వారా సదా నన్ను ప్రోత్సహిస్తారన్న ఆశతో-

శతకోటి కళానమస్సులతో

మీ...

శైలి

for more books visit
www.greatertelugu.org

# కథల వరుస..!

లేత మనసు ........ 5
ఏ గూటి చిలక! ........ 23
ఉపాయం! ........ 26
దేవునితో మాట్లాడే మనిషి! ........ 29
తృప్తిని మించిన ఐశ్వర్యం లేదు! ........ 31
మనిషి-విగ్రహం ! ........ 38
కథ తెచ్చిన సిరి! ........ 39
లాభం ........ 45
రైతు!నక్క! ........ 49
కలము ........ 50
శ్రీమతి తెలివి! ........ 55
మారు వేషం! ........ 59
కలసి వచ్చిన అదృష్టం! ........ 70
దొంగ ........ 71
ముని ఇచ్చిన మణి! ........ 73
నిజాయితీకి విలువ ! ........ 75
ఆసక్తి! ........ 77

for more books visit
www.greatertelugu.org



# లేత మనసు

"అమ్మా!" అన్న అరుపు విని, వంటగదిలో వున్న సీత - చేతిలోని పాత్రను క్రింద పెట్టి "ఏమైంది లక్ష్మీ?" అని అరుచుకుంటూ బయటికి వచ్చింది. ఇంటి ముందు ఎనిమిదేళ్ళ లక్ష్మి భయంతో నిలబడి వుంది. ఎదురుగా రంకెలు వేస్తూ ఎద్దు వేగంగా వస్తోంది.

అది పొలాల వద్దే ఎప్పుడూ కట్టివేసి వుండేది. దానికి పొగరెక్కువ. అందువల్ల కనబడిన వారిని పొడుస్తుంది. ఎవరు దాని కట్లు విప్పారో.. లేక అదే బలవంతంగా తెంచుకుందో.. తెలియదు. ఇంటి ముందు ఎర్ర రంగు గౌనుతో ఆడుకుంటున్న లక్ష్మిని చూసి, అది వేగంగా ఆ అమ్మాయి వైపు రాసాగింది. ఇంటి నుంచి బయటికి వచ్చిన సీత క్షణంలో సంగతి గ్రహించింది. ఆ ఎద్దు ఎవరికీ భయపడదు. అందువల్ల తన కుమార్తెని కాపాడాలని పంగి, లక్ష్మిని ఇంట్లోకి విసిరి, వెనక్కి తిరిగింది. అంతే! ఆ ఎద్దు తన పదునైన కొమ్ములు సీత వెనుక నుంచి కడుపును చీల్చుకుని బయటికి వచ్చాయి. సీత 'అమ్మా!' అని పెద్దగా అరిచి రక్తపు ధారలతో అలాగే క్రింద పడిపోయింది. ఇంట్లో ఆఫీసు పని చేసుకుంటున్న శరత్, భార్య కేక విని, ఆతృతతో బయటికి వచ్చాడు.

నేల మీద పడివున్న సీతని చూసి "సీతా! ఏమైందే!" అంటూ దగ్గరికి తీసుకున్నాడు. కానీ అప్పటికే ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో లీనమై పోయాయి. శరత్ ఏడుస్తూ, "సీతా! ఇంతలో నీకు నూరేళ్ళు నిండాయా? నన్ను వదిలి వెళ్ళడానికి నీకు మనసెలా వచ్చింది? ఈ దరిద్రపు గొట్టు ఎద్దు మనింటికి ఎందుకొచ్చింది?" అని ఏడ్వసాగాడు.

అంతలో చుట్టుప్రక్కల వున్నవారు గుమిగూడారు. ఎదురింటి అవ్వ అంతా చూసినట్టుంది. "శరత్, పాపం! నీ భార్య లోపల పనిచేసుకుంటున్నట్టుంది. నీ కూతురు లక్ష్మీ మీదకు ఆ ఎద్దు వస్తున్న సంగతి తెలుసుకుని, సీత పరిగెత్తుకు







వచ్చి దాన్ని లోపలికి గిరవాటు వేసి, తాను బలి అయిపోయింది. ఇం విచారించి ప్రయోజనం ఏమీ లేదు. పైన జరపవలసింది చూడు.." అన్నది. అ విన్న శరత్ దుఃఖాన్ని ఆపి, కోపంతో లక్ష్మిని చూసాడు. భయంతో లక్ష్మి.. బిత్త చూపులు చూస్తూ, వణుకుతూ 'నేనేంచేయలేదు నాన్నా! నాకేం తెలీదు" అంది.

శరత్ కోపంతో లేచి, లక్ష్మి చెంప మీద టపటపా వాయించి "దరిద్రపుగొట్టుదానా! నీ వల్ల సీత చనిపోయిందా? ఇంట్లో ఆడుకోకుండా బయటక ఎందుకు వెళ్ళావు? ఇక మీదట నీ పాపిష్టి ముఖం నాకు చూపకు" అంటూ లోపలికి వెళ్ళాడు.

తండ్రి చేసిన పని లక్ష్మికి ఏమీ అర్థం కాలేదు. "అమ్మని చంపింది ఆ ఎద్దు, మరి నాన్న ఎందుకు తనని తిడుతున్నారు.. కొడుతున్నారు? తానేం చేసిందని, అసలు అమ్మ లేకుండా తాను మాత్రం వుండగలనా? నాన్న ఎందుకు ఇంతగా మారిపోయారు? అమ్మ వుండేటప్పుడు నన్ను ఎంత ప్రేమగా చూసుకునేవారు. ఇంతకీ నేను చేసిన తప్పు ఏమిటి?" అని ఆలోచిస్తూ వుండిపోయింది.

సీత, శరత్ అన్యోన్య దంపతలు, వారి ముద్దుల కుమార్తె లక్ష్మి. ఆ సంసారంలో ఎప్పుడూ చిన్న పోట్లాటైనా జరగేదికాదు. ఎప్పుడూ ఆనందంగా వుండేవాళ్లు. శరత్‌కు సీత అంటే ఎక్కువ ఇష్టం. ఆమెని వదిలి వుండేవాడు కాదు.

తన ప్రాణపదమైన సీత చనిపోవడంతో, అందుకు కొంత కారణమైన తన కూతురు లక్ష్మిని అసహ్యించుకోసాగాడు. ఆ ఇంట్లో అన్ని కార్యక్రమాలు ముగిసాయి. ఇంటికి వచ్చిన బంధువులు, స్నేహితులు అందరూ వెళ్ళిపోయారు. లక్ష్మి తండ్రితో మాట్లాడాలని శతవిధాలా ప్రయత్నించింది. కానీ శరత్ భార్య మీద ప్రేమతో - కన్న కూతురిని గమనించటం లేదు.

ఆ రోజు లక్ష్మి పుస్తకాల సంచి తగిలించుకుని "నాన్న! అమ్మ పోయాక నేను బడికి వెళ్ళలేదు. ఈ రోజు నుండి బడికి వెళుతాను?" అంటూ భయంగా

for more books visit
www.greatertelugu.org





అంది. "నువ్వెక్కడైనా చావు - నా కెందుకు? బంగారం లాంటి నీ తల్లిని పొట్టన పెట్టుకున్నావు. నువ్వు బ్రతికి వుండి ఎవరిని సాధించాలి? నా కంటి ముందు నిలవకు పో..." అంటూ లోపలికి వెళ్ళాడు.

మర్నాడు తెల్లారగానే శరత్ నిద్రలేచి, బయటికి వెళ్ళి కాఫీ తాగి వచ్చాడు. ఇంట్లో కూతురికి కాఫీ ఇవ్వాలన్న జ్ఞానమైనా లేదు అతనికి! తరువాత అమ్మాయి బడికి వెళుతుంటే.. ఏమైనా తిండి పెట్టాలన్న సంగతి కూడా మరిచాడు. మధ్యాహ్నం భోజనం క్యారియర్‌లో పెట్టివ్వాలన్నది అతనికి గుర్తుకురాలేదు.

పాపం! లక్ష్మికి అన్నీ తెలుసు. కానీ నాన్నని అడిగితే తిడతాడన్న భయంతో ఏమీ తినకుండా బడికెళ్ళిపోయింది. బడి ఇంటి నుండి చాలా దూరంలో వుంది. అమ్మ వుండగా ప్రతిరోజూ తండ్రి సైకిల్ మీద తీసుకువెళ్ళి దిగబెట్టే వారు. తల్లి ప్రేమతో వీడ్కోలు చెప్పేది. కానీ ఈ రోజు నుండి తనకి దిక్కెవరూ లేరు. ఇంత చిన్న వయసులో ఇన్ని కష్టాలు భరించవలసి వచ్చింది. అదే అమ్మ వుంటే, తన చేతితో చిన్న పని కూడా చేయనీయదు.. "అమ్మా! ఎందుకమ్మా నన్ను వదిలి వెళ్ళావు? నువ్వు నా వల్ల చనిపోయావా? నాన్న ఎందుకు ఇంతగా మారిపోయారు.. నువ్వు తిరిగి వచ్చేయమ్మా? నువ్వు లేక బ్రతకలేనమ్మా?" మనసులో అనుకుని ఏడుస్తూ లక్ష్మి వెళ్లసాగింది.

లక్ష్మి నీరసంతో బడిని చేరుకుంది. అప్పటికే క్లాసు జరుగుతోంది. లక్ష్మి తెలివైన పిల్ల, చక్కగా చదువుకుంటుంది. అని మేష్టరికి తెలుసు. అందులో వాళ్ళ అమ్మ చనిపోయిందని పది రోజులు రాలేదని తెలిసివున్నందువల్ల ఆలస్యానికి కారణం అడగకుండా లక్ష్మిని క్లాసులో కూర్చోమన్నారు.

మధ్యాహ్నమైంది అందరు పిల్లలూ తాము తెచ్చుకున్న భోజనం తినసాగారు. కాని లక్ష్మి వద్ద ఏమీ లేదు. అందరూ తింటుంటే ఆ చిన్నారి మనసు వేదన పడసాగింది. ఆకలికి తట్టుకోలేకపోయింది.

for more books visit
www.greatertelugu.org

తిన్నగా క్లాసు గదిలోకి వెళ్లి కుండలో వున్న చల్లని నీటిని రెండు గ్లాసులు త్రాగి, పుస్తకాలు తీసి చదువుకోసాగింది. నాలుగు గంటలకు బడి వదలడంతో పిల్లలు సంతోషంతో ఇంటి వైపు కేకలతో పరిగెత్తసాగారు. కానీ లక్ష్మికి ఇంటికి వెళితే సంతోషమెక్కడిది? బడిలోనే మనసుకు కొంత తృప్తి వుంది. అయినా వెళ్ళక తప్పదుగా. విచారంతో ఇంటివైపు నడిచింది.

లక్ష్మి ఇల్లు చేరి చూడటంతో తలుపుకు తాళం వేసి వుంది. తండ్రి ప్రతిరోజూ సాయంత్రం ఆరుగంటల మీదటే ఆఫీసు నుండి వచ్చేవారు. ఆయన వచ్చేదాకా వేచి వుంది. ఇంటి అరుగు మీద కూర్చుని, హోంవర్క్ చేసుకోసాగింది. తెల్లవారి నుండి తిండి తిననందున, వ్రాసుకుంటూ అలాగే నిద్రలోకి జారుకుంది.

ఏడు గంటలకు ఇంటికి వచ్చిన శరత్ తిన్నెమీద పడుకుని వున్న లక్ష్మిని చూసి, ఏమాత్రం కనికరం చూపకుండా తలుపులు తెరిచి లోపలికి వెళ్ళిపోయాడు. చాలా సేపటికి ఏదో చప్పుడు కావడంతో మెలకువ వచ్చిన లక్ష్మి-ఇంటి తలుపులు తెరిచి వుండడం చూసి లోపలికి నడిచింది. వంట గదిలో శరత్ వంట చేస్తున్నాడు. తిన్నగా తండ్రి వద్దకు వెళ్ళింది. "ఏం కావాలి? నీ దరిద్రపు గొట్టు ముఖాన్ని నాకు చూపవద్దన్నానా.. పో.. అవతలికి!" అని అరిచాడు. లక్ష్మి భయంతో ఏడుస్తూ.. "నాన్నా తెల్లవారినప్పటి నుండి ఏమీ తినలేదు. చాలా ఆకలిగా వుంది నాన్నా!" అంది.

"నీ కల్లిబొల్లి ఏడుపులకు నేను కరగను. ఆనందంగా కాలం గడుపుతున్న నేను నీ మూలంగా ఆఫీసు పని అలా వుంచి, ఇంటి పనికి, వంటవాడినయ్యాను. మీ అమ్మని సంతోషంతో పైకి పంపావు. ఇక నన్ను పంపితే నువ్వు హాయిగా వుండొచ్చు!" అని విసుక్కున్నాడు.

ఆ ములుకుల్లాంటి మాటలు ఆ పసిహృదయాన్ని తీవ్రంగా గాయపరిచాయి. లక్ష్మికి రోషం వచ్చింది.. "ఛీ.. ఇక చచ్చినా పర్వాలేదు, కాని



for more books visit
www.greatertelugu.org



నాన్నని తిండి అడగకూడదు" అని మనసులో అనుకంటూ ప్రక్క గదిలోకి వెళ్ళింది. "ఈ చేతగాని రోషాలకేం కొదవలేదు" అంటూ శరత్ వంట చేయసాగాడు. పక్క గదిలో వున్న లక్ష్మికి అంతకుముందు తల్లి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. "కొన్ని నెలలకు ముందు లక్ష్మి బడి నుండి ఇంటికి రావటంతోనే సీత చాక్లెట్లు ఇస్తూ.. "లక్ష్మీ! నువ్వు అదృష్టవంతురాలివమ్మా! నువ్వు పుట్టిన వెంటనే నాన్నకి ప్రమోషన్ వచ్చింది, నీ పుట్టిన రోజున నీ పేరు మీద నాన్న తీసిన లాటరీ టిక్కెట్టుకు పదివేల రూపాయలు వచ్చిందట! నీకు ఏంకావాలో చెప్పు కొనిపెడతాను!" అంది.

"అమ్మా! నాకు ఏమీ వద్దు. ఎప్పుడూ నాన్న, నువ్వు నన్ను చక్కగా చూసుకోవాలి!" అన్నది లక్ష్మి. సీత ఆనందంతో లక్ష్మిని దగ్గరికి తీసుకుని, "నువ్వు నా బంగారు లక్ష్మివి. ఈ ఇంటి అదృష్ట దేవతవి; నిన్ను వదిలి నేను వుండలేను" అంటూ మోహం మీద ముద్దుల వర్షం కురిపించింది.

ఆ దృశ్యం తన కళ్ళెదుట లక్ష్మికి గుర్తుకు రావడంతోటే ఆమెకి తెలియకుండా కళ్ళ నుండి నీరు ధారాపాతంగా కారసాగింది. "అమ్మా! నన్ను వదిలి వుండలేనని ఇప్పుడు ఎంతో దూరంగా వెళ్ళిపోయావా? నన్నూ నీ దరికి తీసుకుపోమ్మా - నేనిక్కడుండలేను!" అని మనసులో వేడుకోసాగింది. ఏదో శబ్దంలో కల చెదిరి లక్ష్మి కళ్ళు తెరిచింది. ఎదురుగా నాన్న నిలబడి వున్నారు.

"రాత్రిలేదు, పగలులేదు ఎప్పుడూ నిద్రేనా? ప్రతిదానికి నిన్ను వేడుకోవాలా? లోపలికి వెళ్ళి వున్నది తిని, పాత్రలన్నీ శుభ్రంగా కడిగి రా?" అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు.. కనికరం లేని కన్న తండ్రి. లక్ష్మికి తండ్రి మీద ఎనలేని కోపం వచ్చింది. దాంతోపాటు రోషం కూడా పెరిగింది. "ఛీ.. ఈ తిండి తినకూడదు. నేనిలాగే చచ్చిపోవాలి?" అని మనసులో అనుకుంది. కానీ పాత్రలన్నీ కడిగి పెట్టమన్నాడు కదా! లేకపోతే తిడతాడు. అందువల్ల పాత్రలు కడగడానికి వంట గదిలోకి వెళ్లింది. చిన్న పాత్రలో కొంచెం అన్నం వుంది. మిగిలిన





పాత్రలన్నీ ఖాళీగా వున్నాయి. అన్నాన్ని చూడడంతో, ఆ చిన్నారిలో అంతవరకూ నిద్రాణంలో వున్న ఆకలి మేల్కొంది. ఆ సమయంలో రోషం, కోపం అన్నీ అణిగిపోయాయి. ఆకలి బాధకి తట్టుకోలేక అన్నాన్ని ముద్దలు చేసుకుని తినసాగింది. అన్నం చాలా కొద్దిగా వుంది; ఆకలా చాలా ఎక్కువగా వుంది. అయినా ఆకలి తీర్చుకుని, పాత్రలన్నీ కడిగి పెట్టింది.

అంతకుముందు తాను ఒకనాడు రాత్రిపూట భోజనం చేయకుండా పడుకుంటే, తల్లి తనని లేపి, తాను వద్దన్నా రకరకాల కథలూ - కబుర్లూ చెబుతూ కడుపునిండా అన్నం పెట్టి నిద్రబుచ్చేది. కానీ ఈ రోజు తాను కావాలన్నా అన్నం లేదు. ఆపైన అమ్మా లేదు. తనని గమనించే వాళ్లూ లేరు.. అంటూ లోపల మధనపడసాగింది.

వంట గదిలో నుండి లక్ష్మి బయటికి వచ్చి చూసింది. అప్పటికే వీధి తలుపులు గడియవేసి, తండ్రి నిద్రపోతున్నాడు. 'తనికి సవతి తల్లి వుంటే కూడా తన బ్రతుకు ఇంత నరకంలాగా వుండదు. ఛీ.. నాన్న వుండి ఏం ప్రయోజనం?" అని ఆ లేతమనసు బాధపడుతూ పడుకుంది.

మరునాడు లక్ష్మి బడికి వెళ్ళడానికి బయటికి వచ్చింది అంతలో లాటరీ టిక్కెట్లు అమ్ముతున్న తాత, "లక్ష్మి! ఇటు రా..." అని పిలిచాడు. లక్ష్మి అతని వద్దకు వెళ్ళింది. "లక్ష్మి! మీ నాన్న పెడుతున్న బాధలు నేను సూస్తున్నాను. నువ్వు ఈ ఇంటి మహాలక్ష్మివి. నిన్ను నష్టజాతకరాలివని తిడుతున్నాడు మీ నాన్న. అతను మీ అమ్మ పోయినప్పటి నుండి అలా మారిపోయాడు. నువ్వు మహాలక్ష్మివని నిరూపించాలి. నా వద్ద ఒక టిక్కెట్టు తీసుకో! నీకు తప్పక లక్ష రూపాయల బహుమతి వస్తుంది" అన్నాడు.

లక్ష్మి నవ్వుతూ.. "తాతా! నేను నష్టజాతకురాలిని ప్రతిరోజూ మా నాన్న తిడుతున్నాడు. నువ్వు లక్ష రూపాయలు వస్తుందని చెబుతున్నావు. నాకు అదృష్టం


for more books visit
www.greatertelugu.org

వుంటే ఇన్ని కష్టాలు పడవలసివచ్చేదాన్నా?" అంది. "నా మాట విను. ఇంతకుముందు మీ నాన్న నీ పేరుతో తీసిన టిక్కెట్టుకు బహుమతి వచ్చింది. ఒక టిక్కెట్టు తీసి చూడు! నీకు బహుమతి వస్తే మీ నాన్న మారిపోతాడు" అన్నాడు.

ఆ మాటలకు లక్ష్మి మనసులో ఆశ చిగురించింది. తనకి తండ్రితో ముందులా హాయిగా వుండాలన్న ఆశ వుంది. అందువల్ల ఇంటికి వెళ్లి తన వద్ద వున్న రూపాయి తీసుకొచ్చి, ఒక టిక్కెట్టు తీసుకుని బడికి వెళ్ళిపోయింది. ఆ రోజు సాయంత్రం లక్ష్మి బడి నుండి ఇంటికి రావడంతోటే వర్షం మొదలైంది. శరత్ అప్పటికి ఇంకా ఇంటికి రాలేదు. అందువల్ల లక్ష్మి తిన్నె మీద కూర్చుని వర్షాన్ని చూడసాగింది.

ఆరుగంటలకు శరత్ వర్షంలో ముద్దగా తడిసి ఇంటికి వచ్చాడు. లక్ష్మితో ఏమీ మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్ళితల తుడుచుకోకుండా బట్టలు మార్చుకుని పని చేసుకోసాగాడు.

ఇదివరలో నాన్న వర్షంలో తడిసి ఇంటికి వస్తే. అమ్మ తల తుడుచుకోమని టవల్ ఇచ్చి, శ్రమ పరిహారంగా వేడి వేడి కాఫీ ఇవ్వడం లక్ష్మికి గుర్తుకు వచ్చింది. తల సరిగ్గా తుడుచుకోకపోతే జ్వరం వస్తుంది కదా! కానీ ఆ పసికందుకు నాన్నకి ఆ మాట చెప్పడానికి ధైర్యం చాలలేదు. అందువల్ల అలాగే వుండిపోయింది.

మురునాడు లక్ష్మి ఆలశ్యంగా నిద్రలేచింది. వంట గదిలో నాన్న వున్నట్టు అలికిడి లేదు. ఆశ్చర్యపోతూ, తండ్రి గది వద్దకు వెళ్ళి చూసింది. శరత్ ఇంకా నిద్రపోతున్నాడు. బాగా ఆలసినట్టున్నాడు..ఆలస్యంగా నిద్రలేస్తాడేమోనని లక్ష్మి తన పనులు చూసుకోసాగింది.

ఎనిమిది గంటలయింది. అప్పటికీ నాన్న లేవకపోవడంతో లక్ష్మి భయంతో దగ్గరకెళ్ళి, తలను తాకి చూసింది. ఎంతో వేడిగా వుంది. మంచి జ్వరంలో వున్నట్టుంది. లక్ష్మికి ఏం చేయాలో తెలీలేదు. రాత్రి వర్షంలో తడవటం చేత జ్వరం



for more books visit
www.greatertelugu.org



వచ్చిందని తెలుసుకుంది. మరి డాక్టరు రాలి కదా! డాక్టరు ఎక్కడ వుంటారో తెలియదే తనకు! ఇంతవరకు తాను ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళలేదు. కొంతసేపు ఆలోచించి, చివరికి మూడో ఇంటి పంకజం ఇంటికి వెళ్ళి, ఆమె సహాయంతో డాక్టర్‌ని ఇంటికి పిల్చుకుని వచ్చింది.

డాక్టర్ శరత్‌కి ఇంజక్షన్ ఇచ్చి, కొన్ని మాత్రాలు ఇచ్చి వెళ్ళిపోయాడు. తరువాత శరత్ నెమ్మదిగా కళ్ళు తెరిచి, ఎదురుగా వున్న పంకజంని చూసి ఆశ్చర్యపోయాడు. పంకజం జరిగినది వివరంగా చెప్పి, "శరత్! నువ్వు లక్ష్మిని ఎంత అసహ్యించుకున్నా – నీమీద దానికెంత ప్రేమో అర్థం చేసుకో.. లక్ష్మి నాకు నీ జ్వరం సంగతి చెప్పకపోతే, నీ గతి ఏమయ్యేది? భార్య మీద ప్రేమతో కన్న కూతురిని అసహ్యించుకునే వారు ప్రపంచంలో ఎవరూ వుండరు. ఇకనైనా నీ కూతురినీ బాగా చూసుకో! లక్ష్మి నీ ఇంటి మహాలక్ష్మి!" అని చెప్పి వెళ్ళిపోయింది.

శరత్ ఏమీ మాట్లాడలేకపోయాడు. కానీ అతని మనసులో తాను ఏదో తప్పు చేస్తున్నాడేమోనన్న భావం కలిగింది. అంతలో అతని దృష్టి గదిలో వున్న భార్య సీత ఫోటో మీద పడడంతో, కూతురి మీద భావం మంచులా కరిగిపోయింది. "ఛీ.. నీ వల్ల నా సీతని పోగొట్టుకున్నాను.. నువ్వు నా ఇంటికి లక్ష్మి కాదు, నాకు దాపురించిన శని" అని మనసులో తిట్టుకున్నాడు.

రెండు రోజుల తరువాత శరత్ ఆఫీసుకి వెళ్ళాడు. మేనేజర్ అతడ్ని పిలిచి, "శరత్! నువ్వు చేస్తున్న పనులన్నిటిలోనూ చాలా తప్పులు దొర్లుతున్నాయి. నువ్వు సరిగ్గా జవాబు వ్రాయనందున మన దగ్గర ఖాతాదార్ల కంపెనీలు, వేరే వారి వద్దకు వెళ్ళిపోతున్నారు. నీ వల్ల మనకి చాలా నష్టం కలిగింది. ఇంకోసారి ఇలా జరిగిందంటే నీ ఉద్యోగం వూడుతుందని తెలుసుకో" అని బాగా తిట్టి పంపాడు. తన ఇంటి లక్ష్మిని కష్టపెట్టడం వల్ల తనకి ఇంత కష్టం వస్తుందని ఆ మూర్ఖుడు తెలుసుకోలేకపోయాడు.





for more books visit
www.greatertelugu.org



సాయంత్రం శరత్ ఇంటికి రావడంతోనే ఎదురింటి రాజారావు వచ్చి, అందమైన గౌన్ ఇచ్చి, "శరత్ క్రిందటి నెలలో నేను ఢిల్లీకి వెళుతుంటే, నీ భార్య రెండువందలిచ్చి, మంచి గౌను తీసుకురమ్మంది. కానీ నేను వచ్చేటప్పటికి పాపం! ఆమె లేకుండా పోయింది. అయినా ఇది మీ పాపకికదా! నేను తరువాత కలుస్తాను!" అని ఇచ్చి వెళ్ళిపోయాడు.

అంతటినీ దూరం నుండి చూస్తున్న లక్ష్మి "ఆహా! ఆ గౌను ఎంత అందంగా వుంది. ఈ నెలలో నాకు రాబోతున్న పుట్టిన రోజు పండగ కోసం అమ్మ ముందుగా ఏర్పాటు చేసి వుంది. అమ్మా! నువ్వు ఎంత మంచిదానివమ్మా! నువ్వు వున్నంత కాలం నీ గొప్పతనం నాకు తెలియలేదు. ఇప్పుడు నువ్వు లేవు. నేను రమ్మన్నా రానంత దూరంలో వున్నావు!" అని అనుకుంటూ నాన్న వద్దకు వెళ్ళింది.

"ఏం కావాలి?" కటువుగా అడిగాడు తండ్రి. వుదయం మేనేజర్ తనని తిట్టిన తిట్లు కూతురు మీద చూపిస్తున్నాడు. "గౌ....గౌను.. నాకు కదా! ఈ నెలలో నా పుట్టిన రోజు వస్తుంది కదా నాన్నా?" అన్నది. "దరిద్రపుదానికి అంత అందమైన గౌను కావల్సి వచ్చిందా? ఏం అక్కరలేదు.." అంటూ గౌనుని అటక మీదికి విసిరాడు ఆ రక్కశుడు. లక్ష్మి ఏడుస్తూ వెళ్ళిపోయింది. మరునాడు శరత్ ఆఫీసులో పని చేసుకుంటుండగా, తన ఎవరో వచ్చారని ప్యూన్ చెప్పడంతో, పనిని వదిలి బయటికి నడిచాడు.

శరత్ బయట వున్న 'రాంలాల్'ని చూడడంతో నీరుకారిపోయాడు. 'ఆరునెలల క్రిందట తాను కంపెనీ డబ్బు ఇరవైఐదువేలు సొంతానికి వాడుకున్నాడు. దానిని తిరిగి సర్దలేకపోయాడు. కొత్త మేనేజర్ రావడంతో, ఆయన డబ్బు వివరాలు అడగడంతో శరత్ భయపడి, అసలు సంగతి తెలిస్తే తాను బయటికివెళ్ళవలసి వస్తుందని భయంతో తన ఇంటి దస్తావేజులు రాంలాల్ వద్ద కుదువపెట్టి డబ్బు తీసుకుని, కంపెనీలో సర్దేసాడు. ఆ తరువాత నెలలు గడిచినా, శరత్ రాంలాల్

వద్దకు వెళ్ళలేదు. వడ్డీ డబ్బు పైసా కూడా కట్టలేదు. అసలు ఆ సంగతి పూర్తిగా మరచిపోయాడు.

'శరత్‌సాబ్! నన్ను మరచిపోయావా? ఆరు నెలలు గడిచాయి. వడ్డీ కట్టలేదు. నన్ను మోసం చేస్తావా?" అని అడిగాడు. శరత్ 'రాంలాల్! నేను అటువంటివాడిని కాదు. ఇంకో నెల రోజులు గడువు ఇవ్వు. అంతా పూర్తిగా కట్టేస్తాను" అన్నాడు. "నీ మాటల మీద నాకు ఇక నమ్మకంలేదు. వారం రోజులు గడువిస్తాను. అంతలో అసలూ - వడ్డీ అంతా ఇవ్వాలి. లేదా నీ ఇంటిని వేలాం వేసి, నా డబ్బు రా బట్టుకుంటాను. తరువాత బాధపడి ప్రయోజనం వుండదు" అంటూ రాంలాల్ కోపంతో వెళ్ళిపోయాడు. శరత్ అంత డబ్బు వారంరోజులలో ఎలా సంపాదించలగను.. అని ఆలోచిస్తూ పనీ చేసుకోసాగాడు. తన స్నేహితులని అప్పు అడిగాడు. కానీ అంత పెద్ద మొత్తం వారం రోజులలో దొరకడం చాలా కష్టమని చెప్పారు. శరత్‌కి పని చేయడానికి మనసు ఇష్టపడలేదు. అతని ఆలోచన అంతా ఇంటి మీదే వుంది. వారం రోజులలో తాను డబ్బు ఇవ్వకపోతే, రాంలాల్ చెప్పినట్టు ఇల్లు వేలాం వేస్తాడు. అందరి ముందూ తాను అవమానం పాలవవలసి వస్తుందని వేదన పడసాగాడు.

సాయంత్రం మేనేజర్ శరత్‌ని పిలిచి, ఫైల్ ఇచ్చి, "శరత్! ఇందులో కాగితాలన్నీ చిందరవందరగా వున్నాయి. రేపు ఆదివారం నువ్వు ఇంట్లో తీరికగా వీటిని సరిచేసి, తీసుకురా! జాగ్రత్త! ఇది చాలా ముఖ్యమైన ఫైల్" అని చెప్పి అతని చేతికి ఇచ్చాడు. తాను బాధలో వున్నప్పుడు, ఇంటికి తీసుకువెళ్ళి పని చెయ్యమంటున్న మేనేజర్‌ని చూసి శరత్‌కి ఒళ్ళుమండింది. కానీ ఏం చేయగలడు? కోపం దిగమింగుకుని వెళ్ళిపోయాడు. మరునాడు శరత్ ఆఫీసు నుండి తెచ్చిన ఫైల్ కాగితాలు సరిచేయసాగాడు. ఆ సమయంలో ప్రక్క గదిలో లక్ష్మి తన స్నేహితురాలు రమతో ఆడుకుంటోంది. అంతలో ఎవరో పిలవడంతో శరత్ తన పనిని వదిలి



for more books visit
www.greatertelugu.org



బయటికి వెళ్ళాడు. ఫైల్ సరిగ్గా కిటికీ పక్కన వుండడం వల్ల, గాలి వేగంగా వీచడంవల్ల, అందులోని కాగితాలన్నీ ఎగిరి నేలమీద పడిపోయాయి. అది గమనించిన లక్ష్మి "రమా! మా నాన్న పెట్టిన కాగితాలు కిందపడివున్నాయి. నాన్న చూసారంటే, నన్ను తిడతారు. నేను వాటిని సరిచేసి వస్తాను!" అంటూ వెళ్ళి కాగితాలు తీయసాగింది.

శరత్ కోసం అతని స్నేహితుడు రహీం వచ్చాడు. ముందు రోజు శరత్ అతన్ని అప్పు అడిగినపుడు, ఉదయం ఇంటికి వచ్చి ఇస్తానన్నాడు. శరత్ ఆశతో ఫైల్ సంగతి మరచి, బయటికి వెళ్ళాడు. కానీ అతను డబ్బు దొరకలేదని చెప్పి వెళ్ళిపోయాడు. దాంతో శరత్ నీరుకారిపోయాడు. అతని సంతోషం దిగజారిపోయింది. విచారంతో ఇంట్లోకి నడిచాడు.

ఎదురుగా లక్ష్మి ఫైల్‌లోని కాగితాలు తీయటం అతని కంట పడింది. ఆ సమయంలో అక్కడ ఏం జరిగి వుంటుందో వూహించలేకపోయాడు. అప్పు దొరకలేదన్న బాధ అటుండగా, ఎదురుగా తాను చూస్తున్న దృశ్యానికి అతనిలో చెప్పరాని కోపం రగలసాగింది.

ఎదురుగా వున్నది కన్న కూతురన్న సంగతి మరచాడు. "ఆఫీసు ఫైల్‌లోని కాగితాలన్నీ క్రిందపడేస్తావా! నీకెంత అహంభావం" అంటూ దగ్గరికి వెళ్ళి చాచి లక్ష్మి చెంప మీద బలంగా కొట్టాడు. అంత పెద్ద దెబ్బ చిన్నారి లేత చెంప తట్టుకోలేకపోయింది. అంతే కాదు లక్ష్మి ఎగిరి గోడకు కొట్టుకుని అలాగే మూర్ఛపోయింది.

అంతలో ప్రక్క గదిలో నుండి రమ పరిగెత్తుకువచ్చి "అంకుల్! అనవసరంగా లక్ష్మిని కొట్టారు. మీరు వదిలి పెట్టిపోయిన ఫైల్‌లోని కాగితాలు గాలికి కిటికి నుండి ఎగిరి క్రిందపడడంతో పాపం లక్ష్మి వాటిని సరిచేయాలని క్రిందనుండి తీస్తోంది. అంతలో మీరు చాలా తొందరపడ్డారు" అన్నది. అంత








చిన్న పిల్ల అలా చెప్పడంతో శరత్‌కి కొండమీద నుండి క్రింద పడినంతయింది. అతనిలోని కోపం పూర్తిగా చల్లారింది. మొట్టమొదటిసారిగా అతని మనసు ఆలోచించసాగింది. “నేను తప్పు చేసానా? కన్న కూతురిని చూడకుండా ఎంత పెద్ద దెబ్బ కొట్టాను? ఇంతవరకు భార్య మీద మమకారంతో, లక్ష్మిని అసహ్యించుకున్నాను. ఇప్పుడు తాను చేయని పనికి అన్యాయంగా కొట్టాను. ఛీ! నేనెంత నీచుడ్ని? నాకు జ్వరంగా వున్నప్పుడు ఎంత సహాయం చేసింది లక్ష్మి. తను చేసిన మంచి అప్పుడు నాకెందుకు తెలియలేదు? నన్ను ఆ భగవంతుడు కూడా క్షమించడు. కన్న కూతురిని అసహ్యించుకునే తండ్రి ఈ ప్రపంచంలో ఎక్కడైనా వున్నాడా?” అని మనసులో వేదన పడుతూ లక్ష్మి వద్దకు వెళ్ళి, మొహం మీద నీళ్ళు చిలకరించాడు.

కానీ లక్ష్మికి మెలకువ రాలేదు. తలకు బాగా దెబ్బతగలడంవల్ల రక్తంకారసాగింది. శరత్ అది చూడడంతో భయం వేసింది. వెంటనే లక్ష్మిని తీసుకుని దగ్గరలో వున్న ఆస్పత్రికి తీసుకువెళ్లాడు. సమయానికి డాక్టరు అక్కడ లేరు. అందువల్ల నర్సు లక్ష్మికి దెబ్బ తగిలనచోట మందు వేసి, కట్టుకట్టింది. అంతలో అక్కడికి డాక్టర్ వచ్చి, “శరత్! ఏమిటి ఇలా వచ్చావు? అమ్మాయికి ఏమైంది?” అన్నాడు.

లక్ష్మికి దెబ్బ ఎలా తగిలిందో చెప్పడానికి శరత్ సిగ్గుపడ్డాడు. ఏదో అబద్ధం చెప్పి అక్కడి నుండి ఇంటికి వచ్చేసాడు. ఇంటికి వచ్చిన కొంతసేపటికి లక్ష్మి మెల్లిగా మూలగసాగింది. శరత్ ఆతృతతో, “లక్ష్మీ! కళ్ళు తెరిచి చూడమ్మా నేను మీ నాన్నని!” అని మెల్లిగా అన్నాడు. లక్ష్మి మెల్లిగా కళ్ళు తెరిచింది. ఎదురుగా నాన్నని చూడడంతో.. “నాన్నా! నేనేం చేయలేదు.. మరి..?” అంది.

“లక్ష్మీ! నా బంగారుతల్లీ. అంతా నాకు తెలుసు. ఇన్ని రోజులూ ఏదో తెలియని ఆవేశంతో నిన్ను అసహ్యించుకున్నాను” అంటూ శరత్ ఏడ్వసాగాడు.

for more books visit
www.greatertelugu.org

తండ్రి ఏడ్వడం చూసి లక్ష్మి ఆశ్చర్యపోతూ.. చాలా రోజులయినాక తండ్రి తనకు దగ్గరగా వచ్చి, మంచిగా మాట్లాడడం చూసి మనసులో సంతోషపడింది.

అంతలో లాటరీ టిక్కెట్లు అమ్మే తాత వచ్చి, ఇంట్లో దృశ్యాన్ని చూసి, "శరత్ ఇంతలో ఎలా మారావయ్యా! నీ లక్ష్మి నీ ఇంటికి మహాలక్ష్మి అని నిరూపించింది. నీ కూతురు కొన్న టిక్కెట్టుకు లక్షరూపాయలు బహుమతి వచ్చింది. దీంతో నీ కష్టాలు గట్టెక్కుతాయి. ఆ రాంలాల్ అప్పు తీర్చేయవచ్చు. ఇక మీదైనా నీ కూతురిని బాగా చూసుకో!" అని అన్నాడు.

శరత్ విచారంతో "తాతా! ఇన్ని రోజులు నా భార్య మీద వున్న ప్రేమవల్ల ఆ ఘోరమైన దృశ్యాన్ని మరచిపోలేకుండా.. నా కూతురికి అన్యాయం చేసాను. నాలో అంతటి రాక్షసత్వం ఎలా ప్రవేశించిందో తెలియలేదు. జరిగినదంతా తలుచుకుంటే, నాకే సిగేస్తుంది. ఈ రోజు ఆ భగవంతుడే నా కళ్లకు కప్పి వున్న తెరని తెరిపించాడు. ఇక నా చిట్టి తల్లి లేత మనసుకి అన్యాయం జరగదు" అన్నాడు.

అది విని తాత, "లక్ష్మి నువ్వు అదృష్టావంతురాలివమ్మా! లాటరీలో బహుమతితో పాటు పోగొట్టుకున్న తండ్రి ప్రేమను మళ్ళీ సంపాదించుకున్నావు. ఇక హాయిగా వుండు తల్లీ" అని దీవించి వెళ్లిపోయాడు.

శరత్ సంతోషంతో లక్ష్మిని దగ్గరికి తీసుకుని "నువ్వు నిజంగా నా ఇంటి మహాలక్ష్మివి. నా కష్టాలు గట్టెక్కించిన దేవతవి. ఇన్ని రోజులూ నిన్ను కష్టపెట్టినందుకు భగవంతుడు నన్ను శిక్షించాడు. ఇక నుండి మనం ఆనందంగా వుందాం?" అన్నాడు.

లక్ష్మిలోని లేతమనసు ఆనందంతో చిగురించింది. "నాన్నా! ఎప్పటికీ నువ్వు నా మీద ప్రేమతో వుండడమే నాక్కావాల్సింది" అని తండ్రిని గటిగా హత్తుకుంది.



for more books visit
www.greatertelugu.org



# ఏ గూటి చిలక!

రవికాంత్ పొరుగూరిలో ఉన్న ఒక ఆసామి దగ్గర పనికి కుదిరాడు. స్వతహాగా బద్ధకస్తుడైన రవికాంత్ నాలుగు రోజులకొకసారి తమ ఇంట్లో వాళ్ళకి ఒంట్లో బాగోలేదనో లేకపోతే దూరపు బంధువులు చనిపోయారనో వంక పెట్టి పని ఎగ్గొడుతూ ఉండేవాడు.

రవికాంత్ పనిచేసే ఆసామి దగ్గర మరికొంత మంది పనివాళ్ళు ఉండడంతో రవికాంత్ పనికి వెళ్ళకపోయినా ఆ ఆసామి పట్టించుకునేవాడు కాదు. రవికాంత్ తండ్రి శరబప్ప ఒరేయ్ రవీకాంతూ ఇలా వంకలు పెట్టి పనిమానెయ్యడం మంచిది కాదురా వాళ్ళు మనకి జీతం ఇస్తున్నారంటే దానికి తగ్గ పని చేసి వాళ్ళ ఋణం తీర్చుకోవాలిగాని లేనిపోని వంకలతో పనిమానెయ్యడం మంచిది కాదు. మనిషికి బద్ధకం శత్రువు ఆ బద్ధకంవల్ల మనిషి ఎంతో నష్టపోతాడు. నిజాయితీగా బతికే మనిషికి గుర్తింపు వస్తుంది. సంఘంలో పేరు ప్రఖ్యాతులు కలిగి ఉంటాడు అని చెప్పి తండ్రి మాటలకి సరేనని, నువ్వు చెప్పినట్టే పనికి పోతానని చెప్పి తర్వాత వంకలు పెట్టేసేవాడు.

రవికాంత్ పనిచేసే వూర్లో ఉన్న పాఠశాలలోనే రవికాంత్ కొడుకు కేసరి చదువుకునేవాడు. వాడు కూడా రవికాంత్ లాగానే వంకలు పెట్టి స్కూలుకి వెళ్ళడం మానేసి చెట్లంటా పుట్లంటా తిరుగుతూ ఆటలాడేవాడు. బడి వదలగానే ఇంటికొచ్చేసేవాడు. ఒకరోజు రవికాంత్ కేసరి చదివే స్కూలుకెళ్ళి మా పిల్లాడూ ఎలా చదువుతున్నాడని టీచర్ గారిని అడిగాడు.

ఏం చదవడమోనయ్య స్కూలుకి వచ్చేదే తక్కువ ఇంట్లో వాళ్ళు ఆ పని చెప్పారు, ఈ పని చెప్పారు. ఆవూరెళ్ళాం ఈ ఊరెళ్ళాం అని స్కూలుకి సరిగ్గానేరాడు. సరిగా రానివాడేం చదువుతాడు. ఈరోజు ఉదయం స్కూలుకి వచ్చి వాళ్ళ శరబప్ప








తాత చనిపోయాడని ఇంటికి వెళ్ళిపోయాడు అని చెప్పారు టీచరు. రవికాంత్‌కి తల తిరిగినట్టయ్యి నాన్నా, నాన్నా, అని బాధపడుతూ ఊరివైపు పరుగు పెట్టడం మొదలు పెట్టి ఎదురుగా వస్తున్న వాహనాన్ని గుద్దేసి స్పృహ తప్పి పడిపోయాడు. ఆసుపత్రిలో చేర్పితే వారం తరవాత కనులు తెరిచాడు.

ఎదురుగా ఉన్న శరబప్పని చూచి 'నాన్నా నువ్వు' అని ఆగిపోయాడు. చనిపోలేదురా బతికే ఉన్నాను. నువ్వు చనిపోయిన వాళ్ళే చనిపోయారని చెప్పి పని ఎగ్గొట్టేవాడివికాని నీ కొడుకు నీకన్నా గొప్పోడురా బతికున్న నన్ను చనిపోయానని చెప్పి స్కూలు ఎగ్గొట్టాడు. అందుకే అందుకు ఏగూటి చిలక ఆ గూటి పలుకే పలుకుతుందని. చీటికి మాటికి అబద్ధాలడితే ప్రమాదాలు కొని తెచ్చుకున్నట్టే దేవుడి దయవల్ల ప్రమాదం తప్పి వారం రోజులకి కోలుకున్నావు నీకేదయినా అయితే మా పరిస్థితి ఏమిటి? ఈ ముసలి వయసులో మాకు ఇబ్బంది కలిగిస్తావా? అంటూ శరబప్ప కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు.

ఇంకెప్పుడు సాకులు చెప్పి పని ఎగ్గొటను నాన్నా అంటూ తండ్రి మీద ఒట్టు పెట్టుకొని సక్రమంగా పనికి వెళ్ళేవాడు. కేసరికూడా బుద్ధిగా స్కూలుకెళ్ళి చక్కగా చదువుకొని పెద్ద ఉద్యోగస్తుడయ్యాడు. పిల్లలూ అబద్ధాలు చెప్పి స్కూలు మానడం ఎంత ప్రమాదమో చూసారా? నీతి నిజాయితీలతో మెలిగే పిల్లలకి మంచి పేరు వస్తుంది ఎనలేని గౌరవం దక్కుతుంది తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు వస్తాయి!

for more books visit
www.greatertelugu.org

# ఉపాయం!

సూరమ్మ కొడుకు సుందరం పెళ్ళికి ముందే ఇంటి ప్రక్కన వాళ్ళు అంతా ఆమె వచ్చే కోడల్ని ఎంత రాచి రంపాన పెడుతుందో అనుకునేవారు. సూరమ్మ కొడుకు పెళ్ళి మంచి కుటుంబంలోని విజయ అనే అమ్మాయితో చేసింది. సుందరం ఊళ్లో ఉన్న తమ పొలం చూసుకుంటుంటాడు.

సూరమ్మ కోడలు విజయ ఏంతో నెమ్మదస్తురాలు, నమ్రత గలది. అదే ఆమె పాలిట శాపమైంది. తన అత్త విషయంలో సూరమ్మ కోడలి మంచి తనాన్ని ఆసరాగా తీసుకొని ఆమెను సాధించేది. రోజంతా కోడలితో పనిచేయించి తనే పనంతా చేస్తున్నట్టు చెప్పడం ఆమెకు అలవాటు.

సుందరం తల్లిచాటువాడు అవ్వడం వల్ల విజయ తన బాధలను అతనికి చెప్పినా "కాస్త సర్దుకొని పో... అంతా చక్కబడుతుంది. ఏదో పెద్ద మనిషి కదా చాదస్తం ఎక్కువ" అని నచ్చ చెబుతుండేవాడు.

విజయ తండ్రి ఓసారి తన కూతురుని కొన్ని రోజులు ఉంటుందని చెప్పి తన ఇంటికి తీసుకొని వెళ్ళాడు. విజయకు తన తల్లిదండ్రులకు తన సమస్యలు చెప్పి నొప్పించడం ఇష్టం లేక వాళ్ళకు ఏమీ చెప్పలేదు. ఇంటికి వచ్చిన తన పినతల్లి కొడుకు నందకిషోర్ విజయ వాలకం చూసి సంగతే మిటని గట్టిగా అడిగాడు. అతను ఆ ఊళ్లోనే ఉన్న స్కూల్లో ఉపాధ్యాయుడు. విజయ విషయం అంతా వివరంగా తనకు చెప్పింది.

అతను విజయకు ఓ పరిష్కారం చెప్పాడు. కాని ఆమె మొదట్లో ఒప్పుకోకపోయినా చివరికి అంగీకరించింది. తర్వాత వారం రోజుల తర్వాత విజయ భర్త సుందరం వచ్చి ఆమెను తీసుకొని వెళ్ళాడు.



for more books visit
www.greatertelugu.org





కొడుకు పొలానికి వెళ్ళగానే సూరమ్మ కోడలు చేస్తున్న ఇంటి పనులలో తప్పులు పట్టసాగింది ఎప్పటి లాగానే. విజయ సౌమ్యంగా "అత్తయ్యా మీరు ఇలా పనులను సరిదిద్దబట్టి నెను నేర్చుకోగలుగుతున్నాను. మా ఇంట్లో అయితే మా అమ్మ నేర్పేది. ఇక్కడ మీరు తప్ప నాకు ఎవరున్నారు నేర్పడానికి" అంది.

సూరమ్మ గుర్రుగా చూస్తూ "మాటలు నేర్చావు ఇంటికి వెళ్ళి. సరేగాని ముందు బియ్యం ఏరు అని ఇంట్లో ఉన్న సగం బియ్యం బస్తా బియ్యం ఆమె ముందు పోసింది.

విజయ ఆ బియ్యం ఏరేసరికి నాలుగు గంటలు పట్టింది. ఆలోపులో సూరమ్మ ఓ కునుకు తీసి కొడుకు వచ్చే సమయం లోపు ఉప్మా చెయ్యమని పురమాయించింది. విజయ ఉప్మాచెయ్యడం పూర్తిచేసింది. ఇంతలో సుందరం వచ్చాడు. ఆ సమయానికి సూరమ్మ నడుము పట్టుకొని కూర్చుంది. సుందరం "ఏమయిందమ్మ" అని అడిగాడు. సూరమ్మ "బియ్యం అంతా ఏరి నీకోసం టిఫిన్ చేసేసరికి నడుము పట్టేసింది" అంది.

సుందరం కాస్త కోపంగా "విజయ ఏం చేస్తుంది. ఇంటి పనంతా నీతోనే చేయిస్తుందా" అన్నాడు. విజయ "అత్తయ్య అన్ని పనులూ తనే చేస్తారు. ఈ వయసులో మీరు కష్టపడడం ఎందుకు నేను చేస్తానని ఎంత చెప్పినా వినకుండా" అంది. సూరమ్మ కాస్త తెల్లబోయినా "ఈ కాలం ఆడ పిల్లలు ఎక్కువ పని చేయ్యలేరు మాలా కొంచెం పని చేస్తే చాలు ఆ అలుపు తీరడానికి రెండు రోజులు మంచం ఎక్కుతారు" అంది.

సూరమ్మ ఉప్మా ప్లేటులో వేసుకొని వచ్చి కొడుకు ప్రక్కన కూర్చొని "నీ కోసం జీడిపప్పు వేసి ఉప్మా చేసాను తినరా సుందరం" అంది. సుందరం ఉప్మా నోట్లో పెట్టుకొని కెవ్వున కేకవేసి నోట్లో ఉన్నదంతా బయటికెళ్ళి ఉమ్మేసాడు.



for more books visit
www.greatertelugu.org



# దేవునితో మాట్లాడే మనిషి!

ఒకానొకప్పుడు ఒక యాత్రికుడు చాలా పుణ్యక్షేత్రాలు, సాధు సత్పురుషులను దర్శిస్తూ వెళ్తున్నాడు. అతనికి ఎవరో "ఇక్కడికి దగ్గరలోనే ఒక గొప్ప సాధు పురుషుడు వున్నాడు" అని చెప్పారు. ఆ ప్రకారమే ఆయన్ని దర్శించుకోవటానికి వెళ్ళాడతను. ఆ వృద్ధ సాధువు తెల్లని బవిరి గడ్డంతో, బక్క చిక్కిన శరీరంతో కృశించి వున్నాడు.

"అయ్యా! తమరు దేవునితో మాట్లాడుతారని అంతా చెప్పుకుంటున్నారు. నిజమేనా?" అని ఆయన్ను అడిగాడు ఆ యాత్రికుడు. "నేను చాలా సంవత్సరాల నుండి ప్రశాంతతను వెతుక్కుంటూ యిక్కడికి వచ్చాను. రాత్రిపూట కృరమృగాల





భయంకరమైన అరుపులకు భయపడుతూ వుండేవాణ్ణి. ఆ భయం పోగొట్టుకోవటానికి నాకు నేనే బిగ్గరగా మాట్లాడుతూ వుండేవాణ్ణి. ఇక్కడి వాళ్ళకు నా భాష అర్థం కాక నేను దేవునితో మాట్లాడు తున్నాననుకునేవారు. నన్నొక గొప్ప సాధువుగా భావించి నాకు ఆహారమూ, యితర కానుకలూ సమర్పించేవారు.

నేను దేవునితో మాట్లాడుతానని వాళ్ళంతా ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చారు కాబట్టి నాతో నేను మాట్లాడుకునే బదులు, ఆ కనిపించని దేవునితో మాట్లాడడం మొదలు పెట్టాను. బహూషా ఆ దేవుడు నేను చెప్పేదంతా వింటున్నాడో ఏమో కానీ నాకు కావాల్సినవన్నీ సమకూర్చుతున్నాడు" అని చెప్పాడు. ఆ యాత్రికుడు సాధువుతో మాట్లాడి, గుట్ట దిగి కిందికి వచ్చేసరికి, ఆ వూరి వాళ్ళంతా అతని రాక కోసం ఎదురుచూస్తున్నారు. అతడు రాగానే "దేవునితో మాట్లాడే సాధువును కలిసారా?" అని ఆత్రంగా ప్రశ్నించారు. "ఆఁ చూసా. ఆయన నాతోకూడా మాట్లాడాడు" అని చెప్పాడా యాత్రికుడు.



for more books visit
www.greatertelugu.org



# తృప్తిని మించిన ఐశ్వర్యం లెదు!

సుధాకర్‌కు దగ్గరి బంధువులంటూ ఎవరూ లేరు, అతడు పెండ్లికాని యువకుడు. బ్రతుకు తెరవుకోసం ఒక కిరణా కొట్టు నడుపుతున్నాడు. వ్యాపారం ఫర్వాలేదు. కానీ బాగా లాభాలు గడించి లక్షాదికారి అయిపోవాలని ఒక తాపత్రయపడేవాడు.

సుధాకర్ తన వీధిలోనే పెద్ద భవంతిలో నివసించే కోటీశ్వరుడ రాజారాంతో తనను పోల్చుకునేవాడు. రాజారాంలా బంగళాలో నివసించాలని ఇంటినిండా దాసదాసీ జనం ఉండి తనను సేవించాలని, ప్రతి ఒక్కరు తనక నమస్కరించాలని, ఎప్పుడూ విందులు - వినోదాలతో కాలం గడపాలని కోరుకునేవాడు. ఇవన్నీ కావాలంటే డబ్బు కావాలని, డబ్బుంటే మనిషికి మనశ్శాంతి సంతోషం అన్నీ అంటాయని సుధాకర్ అభిప్రాయపడేవాడు.

కోటీశ్వరుడు రాజారాంకు పొరుగునే ఉన్న జమిందారు తన కూతుర్ని వైభవంగా వివాహం జరిపించాడు. అది కూడా సుధాకర్ బాధకు కారణమైంది సుధాకర్‌కు కొంతమంది పిల్లనిస్తామంటూ వచ్చారు. కాని గొప్పింటి సంబంధ కోసం ఎదురు చూడసాగాడు సుధాకర్. కొంతకాలానికి పేదింటి సంబంధం రావట కూడా గగనమైంది. ఉన్న దానితో తృప్తి పడి తన అంతస్తుకు తగిన సంబంధ చేసుకుని సుఖపడమని స్నేహితులు హితవు చెప్పారు. అయినా అతడు వారి మాటల లెక్క చెయలేదు. డబ్బులేనప్పుడు సుఖం - సంతోషం ఎలా వస్తాయని ఎదుర ప్రశ్న వేసేవాడు. దాంతో సలహాలు ఇవ్వటం మానేశారు స్నేహితులు.

సుధాకర్ కోరికలు ఇలా ఉండగా ఆ సంవత్సరం వ్యాపారం సరిగ జరగక నష్టం వచ్చింది. దాంతో పూర్తిగా నిరాశకులోనై ఆత్మహత్య చేసుకోవాల భావించి ఊరి చివర ఉన్న పాడుబడిన బావిలో దూకబోతుండగా ఆ దారినే వెళుతున







కాంతయ్య అనే వ్యక్తి గమనించి అతడిని వారించాడు. సుధాకర్ కథంతా తెలుసుకున్నాడు.

"వ్యాపారంలో నష్టం వచ్చినంత మాత్రాన ఆత్మహత్య చేసుకోవాలా?" అని అడిగాడు కాంతయ్య. "లాభాలు లేనప్పుడు నేను డబ్బు ఎలా సంపాదించను. డబ్బు లేనప్పుడు నేను ఎంతో సంతోషంగా, సుఖంగా జీవించగలను. సంతోషం లేని బ్రతుకు దండగ నన్ను ఆత్మహత్య చేసుకోనివ్వండి" అన్నాడు సుధాకర్.

కాంతయ్య ఎంత నచ్చ చెప్పినా వినలేదు సుధాకర్. "సరే! ఈ జీవితం, ఈ శరీరం నీకు అక్కర్లేదు అవునా? అడిగాడు కాంతయ్య. "అవును" సమాధానమిచ్చాడు సుధాకర్. "నీవు ఆత్మహత్య చేసుకోవటానికి నాకు అభ్యంతరం ఏమీ లేదు. కాకపోతే నాదొక చిన్న కోరిక" చెప్పాడు కాంతయ్య. "నీ కోరికలు తీర్చటానికి నా దగ్గర డబ్బులేదు" "డబ్బుతో పనిలేదు. నీవు ఈ క్షణాన నా కోరిక తీర్చగలవు" "అయితే చెప్పు. తీరుస్తాను." "ఏమీ లేదు! నేను ఒక అనాథ శరణాలయంలో ఒక వృద్ధాశ్రమంలో పనిచేస్తున్నాను. నేను ఒక పది రోజులు అత్యవసరమైన పనిమీద పొరుగూరు వెళ్ళాలి. నా బదులు వేరెవరినైనా కుదిర్చి వెళ్ళమని నా యజమాని చెప్పాడు. ఆ బదులు ఈ పదిరోజులు నీవు పనిచేయి. నీవు ఈ రోజే ఆత్మహత్య చేసుకున్నావని భావించుకో. నీకు అవసరం కాని శరీరం నీదికాదు అనుకో పది రోజుల తరువాత నీ యిష్టం" చెప్పాడు కాంతయ్య.

ఆలోచించాడు సుధాకర్. "కాంతయ్య చెప్పింది నిజమే! తనకు అక్కర్లేని. ఈ శరీరంలో ఇంకో పది రోజులు గడుపుతాడు. కాంతయ్యకు చేసిన సాయం వల్ల వచ్చే జన్మలోనైనా ధనవంతుడిగా పుడతానేమో?" అని భావించి ఒప్పుకున్నాడు. వెంటనే కాంతయ్య సుధాకర్‌ను తీసుకొని పొరుగు గ్రామంలో ఉన్న ఒక అనాథ శరణాలయానికి వెళ్ళాడు. సుధాకర్‌ను ఒకచోట ఉండమని చెప్పి లోపల ఉన్న అధికారితో ఏదో మాట్లాడి అధికారితో కలసి బయటకు వచ్చాడు కాంతయ్య.

for more books visit
www.greatertelugu.org

"కాంతయ్య చేసే పనులన్నీ ఈ పది రోజులూ నీవే చేయాలి" సుధాకర్‌తో చెప్పాడు ఆ అధికారి. తలూపాడు సుధాకర్. సుధాకర్ చెయ్యాల్సిన పనులన్నీ వివరంగా చెప్పి వెళ్ళిపోయాడు కాంతయ్య. ఆ శరణాలయంలో నెలల పిల్లల నుండి పది సంవత్సరాల వయసుగల పిల్లల వరకు చాలామంది పిల్లలు ఉన్నారు. కొంత మంది పసిపిల్లలు గుక్క పట్టి ఏడవసాగారు. పసి పిల్లలకు ఆలనా-పాలనా చూసే గంగకు జ్వరం రావటంతో రెండు రోజులనుండి ఆశ్రమానికి రావటం లేదు. ఆ బాధ్యత కూడా సుధాకర్ మీదే పడింది. పసిపిల్లలను ఎత్తుకోవటం వాళ్ళను ఓదార్చటం కొత్తగా ఉన్నప్పటికీ తనకు వద్దనుకున్న శరీరంతో ఎంత కష్టమైన పనులు చేస్తే మటుకు ఏం? అని భావించుకొని వారి ఆలనా పాలనా చూడసాగాడు. వారికి పాలు పట్టదం, స్నానాదికాలు చేయించటం వాళ్ళను నిద్రపుచ్చటం ఆడించటం మొదలైన పనులు చేయసాగాడు.

ప్రమాదాలలో అయిన వాళ్ళందరిని పోగొట్టుకుని అనాథశరణాలయానికి చేరిన ఊహ తెలిసిన పిల్లలు తల్లితండ్రుల కోసం దిగులు పడి ఏడవసాగారు. వారికి కథలు చెప్పి నవ్వించేవాడు. హాస్యపు కథలు అభినయించి మరీ చెప్పే వాడు. దీనితో ఆ పిల్లలు తమ దిగులు మరిచి "బాబాయ్" అని పిలుస్తూ సుధాకర్ వెంట తిరిగే వాళ్ళు.

ఆ పక్కనే వృద్ధాశ్రమం కూడా ఉంది. దాంట్లో వృద్ధులందరిదీ ఒకొక్కరిది ఒక్కొక కథ. కొంత మంది తమ పనులు తామే చేసుకునేవారు. కొంత మంది తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కాలకృత్యాలు తీర్చుకోవటానికి కూడా ఇతరుల మీద ఆధారపడేవారు. అట్లాంటి వారికి సుధాకర్ సహాయపడేవాడు. వాళ్ళు చెప్పేవన్నీ శ్రద్ధగా వినేవాడు. తాము చెప్పే తమ కష్టనష్టాలన్నింటిని శ్రద్ధగా విని తమకు విసుక్కోకుండా సేవలు చేసే సుధాకరంటే ఆ వృద్ధాశ్రమంలోనివారందరికి ఎంతో అభిమానం.



for more books visit
www.greatertelugu.org



కాని సుధాకర్ ఉద్దేశం వేరు. ఎలాగూ తాను పది రోజుల తర్వా
ఆత్మహత్య చేసుకుంటాడు. తాను వద్దనుకున్న తన శరీరం ఎలా ఉపయోగపడ
తనకు అవసరం.

వారం రోజులు గడిచాయి. సుధాకర్‌ను చూడగానే పసిపిల్లలు ఏడుప
ఆపి ఎత్తుకోమన్నట్లుగా చేతులు చాపి బోసి నవ్వులు నవ్వేవారు. కొంచెం పె
పిల్లలు "బాబాయ్" అంటూ వదలకుండా తిరిగేవాళ్ళు. సుధాకర్ దగ్గర ఉం
వాళ్ళ కళ్ళల్లో మెరుపులు. వాళ్ళ ముఖంలో సంతోషం. నిద్రలో కూడా సుధాకర్
కలవరించేవాళ్ళు. వాళ్ళ సంతోషం, ఆ బోసి నవ్వులు చూడగానే సుధాకర్ ఎంత
ఆనందపడేవాడు. ఇది వరకటి లాగాకాకుండా వాళ్ళకు ఎంతో ఇష్టంగా సే
చేసేవాడు. ఏదైనా పనిమీద బయటికి వెళ్ళినా ఎవరో ఒకరు చంకలో ఉండాల్సిందే
వృద్ధాశ్రమంలో కూడా సుధాకర్ కోసం కలవరించేవాళ్ళు. సుధాకర్‌ను ఎంతగాన
మెచ్చుకొని నూరేళ్ళు జీవించమని ఆశీర్వదించేవాళ్ళు. "నీకు ఎవరూ లేక పోయిన
మేమందరం నీకు పితృ సమానులమే" అని ఊరడించేవాళ్ళు.

సుధాకర్ మనసులో అశాంతి మాయమైంది. తనకోసం అందరూ అల
తాపత్రయపడటం అతనికి అమితానందం కలిగించింది. డబ్బు గురించిన ఆలోచన
అతని మదిలో నుండి తొలగిపోయింది. అతనికి ఇప్పుడు ఎంతో తృప్తిగా ఉంది
తన చేతిలో పైసా లేదు. అయినా తనకు ఇంత తృప్తి ఎలా వచ్చింది అని
ఆశ్చర్యపోయాడు. వాళ్ళతో. ఆడుతూ పాడుతూ సేవచేస్తూ తన ఆత్మహత్య విషయమే
మరిచిపోయాడు సుధాకర్.

పదిరోజులు గడిచాయి. కాంతయ్య తిరిగి వచ్చాడు. కాంతయ్య
చూశాకగానీ గుర్తురాలేదు. పది రోజులు గడచిన సంగతి. "ఇచ్చిన మాట ప్రకార
ఈ పదిరోజులు నా బాధ్యతలు నీవు నెరవేర్చినందుకు కృతజ్ఞతలు. ఇక నీవు








వెళ్ళవచ్చు" అన్నాడు కాంతయ్య. అందర్నీ వదిలి వెళ్ళాలంటే బాధగా అనిపించింది సుధాకర్‌కి. మౌనంగా చూస్తూ నిలబడ్డాడు.

బాబాయ్ వెళ్ళొద్దు! బాబాయ్! అంటూ ఆ ఆశ్రమంలోని పిల్లలందరూ చుట్టు ముట్టారు. వృద్ధులు కూడా ఒక ఆత్మీయుడు వెళ్ళిపోతున్నట్లుగా బాధపడసాగారు. సుధాకర్‌కు బాధగా ఉంది. తనకోసం ఇంతమంది ఆరాట పడుతుండటం సంతోషంగాను ఉంది. కాంతారావు వైపు తిరిగి పదిరోజుల కిందట తన నిర్ణయాన్ని మార్చుకుంటున్నాట్లు, పరులకు సేవ చేయటంలోనే ఎంతో తృప్తి ఉందని తెలుసుకున్నట్లు చెప్పాడు.

"కేవలం డబ్బువల్లనే తృప్తి కలుగుతుందనే నీ అభిప్రాయం. తప్పని చెప్పటానికే నీకు ఈ పనిని అప్పగించాను. ఆరోజు ఆత్మహత్య వద్దని చెప్పినా వినిపించుకోని ఆవేశంలో ఉన్నావు. అందుకే పదిరోజులు గడువు అడిగాను. ఈ లోపులో నీకు ఆవేశం తగ్గి ఆలోచన పెరిగింది. ఆర్తులకు సేవ చేయటంలోనే ఎంతో తృప్తిఉంది" అన్నాడు కాంతయ్య. తగిన సంబంధం చూసి పెండ్లి చేసుకొని తనపాత వ్యాపారాన్ని నేర్పుగా చేయసాగాడు సుధాకర్. రోజులో కొంతసేపన్నా ఆశ్రమంలోని వాళ్ళతో గడిపి వాళ్ళను చేతనైన సాయం చేయసాగాడు. జీవితంలో ఎప్పుడూ అసంతృప్తి చెందలేదు.

for more books visit
www.greatertelugu.org

# మనిషి-విగ్రహం !

చాలాకాలం క్రితం ఒక బీదవాడు వుండేవాడు. అయితే అతనికి తృప్తి అనేది లేదు. తాను ధనవంతుణ్ణి కావాలని అతని కోరిక. తనకు అష్టయిశ్వర్యాలు. ప్రసాదించమని అతడు ఎప్పుడూ దేవుణ్ణి కోరుతూ వుండేవాడు. తన యింట్లో ఒక దేవుని విగ్రహం పెట్టుకుని, పూజ చేసి, సాష్టాంగ ప్రణామం చేస్తూ వుండేవాడు. అతను తన శక్త్యానుసారం పూజిస్తూ వుండేవాడు. కాని అతని కోరిక మాత్రం తీరక ఎప్పటిలాగే బీదవానిగానే వుండిపోయాడు.

ఆఖరికి అతని ఓపిక నశించింది. సహనం కోల్పోయాడు. ఆ విగ్రహాన్ని తీసి బలంగా గోడకేసి కొట్టాడు. ఆ విగ్రహం తన కోడకు గుద్దుకుని విరిగింది. దాంట్లోనించి బంగారు నాణాలు జలజలరాలాయి. ఆ బీదవాడు ఆశ్చర్యచకితుడయ్యాడు. నేలమీద పడి గబగబ ఆ నాణాలన్నీ ఏరాడు. "ఓ.... నువ్వెంత మోసగానివి! ఇన్నేళ్ళబట్టి నిన్ను పూజించి, నీ ముందు మోకరిల్లి ప్రార్థిస్తే నా మొరాలకించలేదు. కానీ నిన్ను అవమానిస్తే నా కోరిక తీర్చావు. భలే దేవునివి!" అన్నాడు.





for more books visit
www.greatertelugu.org



# కథ తెచ్చిన సిరి!

పూర్వం విరూపాక్షపురంలో గరుడమ్మ అనే వయసు మళ్ళిన వితంతువు ఉండేది. ఆమె రోజూ ఉదయాన్నే అట్లు వేసి అమ్ముతుండేది. మిగతా సమయాల్లో చుట్టు ప్రక్కలవారికి పనుల్లో సాయం చేసి వారిచ్చే తృణమో పణమో పుచ్చుకునేది. పగలెన్ని పనులున్నా సాయంకాలం కాగానే తన ఇంటి అరుగుపై కూర్చుని కథలు చెప్పేది. ఆమె చెప్పే కథలు ఎన్నెన్నో నీతికథలు, భక్తికథలు, వీర, రౌద్ర, జానపద, పౌరాణిక ఇలా ఏ ఏ వయసుల వారికి తగినట్లు ఆయా కథలు చెప్పడం ఆమెకు కొట్టినపిండి. సందర్భానికి తగినట్లు అభినయిస్తూ సర్వం పెంచుతూ తగ్గిస్తూ, ముఖంలో హావభావాలు ప్రదర్శిస్తూ ఆమె చెప్పే కథలు చిన్నా పెద్దా అందరినీ అలరించేవి. ఆమె చెప్పే కథలు దారిన వెళ్ళేవారు ఆగి విని మరీ వెళ్ళేవారు. ఇక పిల్లలయితే చెవులు కళ్ళు అప్పగించి మరీ ఆద్యంతం మంత్రముగ్ధులయిపోయేవారు.

ఇదిలా ఉండగా ఆ ఏడాది పంటలు బాగా పండడంతో ప్రజలందరూ కలిసి ప్రక్క గ్రామంలోని విరూపాక్ష స్వామి కళ్యాణోత్సవాలు జరపాలని నిశ్చయించారు.

అందుకని ఉత్సాహంగా బళ్ళు కట్టుకుని ఊరందరూ తరలి వెళ్ళారు. గరుడమ్మ వెళ్ళలేదు. నాకెందుకు నాయనా! లేని ప్రయాస. ఇక్కడి నుండే ఒక మొక్కు మొక్కుతాను మీరెళ్ళి రండి అంది.

అయితే ఇరుగు పొరుగువారు తాము రావడానికి రెండు మూడు రోజులవుతుంది కాబట్టి తమ ఇళ్ళను జాగ్రత్తగా కనిపెట్టుకుని ఉండమని ఇద్దరు బాలకుల్ని గరుడమ్మకు తోడుగా ఉంచి వెళ్ళారు.

ఆ రాత్రి బాగా పొద్దుపోయింది. సన్నని దీపపు వెలుగులో నిద్ర పట్టని ముసలమ్మ కథ చెబుతుంటే బాలకులిద్దరు పడుకొనే ఊ కొడుతున్నారు. ఇంతలో







ఆ దారిన వెళుతున్న కన్నపు దొంగ కఠారి వీరన్న గరుడమ్మ ఇంట్లో వెలుగు చూసి పక్కనే నక్కాడు. కథ చెబుతున్న గరుడమ్మ మాటలు ఆగి ఆగి రహస్యం చెబుతున్నట్లుగా ఇంట్లోంచి వినబడుతున్నాయి. కథ సాగిపోతూంది.

"అలా రాజుగారి తోటలో గుండిగల కొద్దీ సంపద దేవీ విగ్రహం కింద ఉందన్న సంగతి సేనాధిపతికి తప్ప మరెవ్వరికీ తెలియదు. దాన్ని దోచుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడు. అతనేం చేయబోయేది రేపు తెలుస్తుంది. అంటూ కథ రేపటికి వాయిదా వేసి నిద్రకు పక్రమించింది గరుడమ్మ. బాలకులిద్దరూ అంతకుముందే నిద్రపోయారు.

తెల్లవారింది రాజభటులొచ్చి గరుడమ్మను పట్టుకుపోయారు. గరుడమ్మకు తనేం చేసిందీ అర్థంగాక అయోమయంగా వారి వెంట నడిచింది. రాజ సభలో విరూపాక్ష భూపాలుడు సింహాసనమలంకరించియున్నాడు. ఎదురుగా పాతికేళ్ళ కఠారి వీరన్నను బంధించి నిలబెట్టియున్నారు. గరుడమ్మ వచ్చి దూరంగా నిలుచుంది. "ఇదిగో ప్రభూ! ఈ ముసలమ్మే రాత్రి నాకు నిధి గురించి తెలిపింది" అన్నాడాయువకుడు నేరం ముసలమ్మ మీదికి నెడుతూ... గరుడమ్మకు అంతా అర్థమైపోయింది. వీడెవడో రాత్రి తను చెప్పిన కథ విని నిజమని నమ్మి కోటలో దొంగతనానికి వచ్చుంటాడనుకుంది. దీనికి నీ సమాధానమేమిటి? అంటూ సైన్యాధికారి నిలదీశాడు గరుడమ్మను.

గరుడమ్మ ఆలోచించింది. ఏదో ఒకటి చెప్పాలి. లేకుంటే నేరం తనమీదికి వచ్చేలా ఉంది అనుకుంది. నెమ్మదిగా వీరన్న దగ్గరికెళ్ళి ఎగాదిగా చూసిందతనిని నింపాదిగా "ప్రభూ! వీడు దొంగ, దేశద్రోహి, నా బంధువునని చెప్పి నా యింట చేరాడు. ఆదరించాను, రాజుగారి కొలువులో ఉద్యోగమన్నాడు. నమ్మాను, మగ దిక్కులేనిదాన్ని, నాకు తెలిసిన నిధి రహస్యం వీనికి చెప్పి రహస్యంగా రాజుగారి చెవిన వేయమన్నాను. ఇంత ద్రోహం చేస్తాడననుకోలేదు ప్రభూ! తరతరాలుగా

for more books visit
www.greatertelugu.org







మీ కొలువులో విశ్వాస పాత్రులుగా మెలిన వంశంమాది అంది తొణక్కుండా. దీంతో దొంగ గతుక్కుమన్నాడు. ముసలమ్మ అబద్ధమాడి ఏం చేయబోయేది వాడికి అర్థం కాలేదు.

ఏమైతేనేం మీవల్ల మా పూర్వీకుల అమూల్య సంపద బయటపడిందిక్కడ. ఆ నిధి రహస్యంనీకెలా తెలుసు? అంటూ రాజుగారు ప్రశ్నించారు గరుడమ్మను. అది రహస్యంగా తమకు మాత్రమే మనవి చేస్తాను ప్రభూ! అది చేతులు నలుపుకుంటూ దీంతో రాజుగారికి ఈ విషయంపై మరింత ఆసక్తి కలిగింది. సరే! దొంగతనం చేసిన ఈ యువకుడిని చెరసాలలో వేయండి. ముసలమ్మను తర్వాత విచారిస్తాం అంటూ ఆదేశించాడు రాజు. ఆ సాయంత్రం ఉద్యానవనంలో విహరిస్తున్న రాజుగారికి ముసలమ్మ విషయం గుర్తుకొచ్చింది. వెంటనే భటులను పంపి గరుడమ్మను పిలిపించాడు. నిధి గురించి అడిగాడు. గరుడమ్మ విషయం చెప్పుకొచ్చింది. అప్పట్లో తమరి తాతగారైన అనంగ భూపాలప్రభువు పరిపాలనలో మా తాతగారైన వీరపునాయుడు సైనికుడుగా ఉండేవారట ప్రభూ! అందమైనవాడు. ధైర్యశాలికూడా అప్పటి మహారాణి తెగ మెచ్చుకునే వారట కూడా. పైగా మా తాతగారి రాకపోకలకు అంతఃపురంలో ఎటు వంటి ఆంక్షలు లేకుండా చేశారటకూడాను. ఆ మహారాణి మా తాతగారికిచ్చిన కానుకలు కాదన లేక స్వీకరించినా ఒక సాధారణ సైనికుని ఇంట్లో అంత సంపద ఉండడం క్షేమం కాదు కనుక వాటిని ఇక్కడే పాతి పెట్టించారట ప్రభూ! అంది ధైర్యంగా గరుడమ్మ.

దీంతో రాజుగారి భ్రుకుటి ముడిపడింది. పైగా అంతఃపుర రహస్యాలు మీకెలా తెలుస్తాయి. ప్రభూ! అంది ముక్తాయింపుగా. రాజు మారు మాటాడలేదు. తీవ్రమైన ఆలోచనలో పడ్డాడు. అప్పటి మహారాణి తన నాయనమ్మ ఒక సాధారణ సైనికునికి అంతఃపుర ప్రవేశం కల్పించడమా! పైగా కానుకలివ్వడమా? ఇది అబద్ధమనడానికి వీలులేదు. సాక్ష్యంగా చాలా సంపదే దొరికింది. విచారించి నిగ్గు

for more books visit
www.greatertelugu.org




తేల్చడానికి ఆనాటి వారెవ్వరూ లేరు. పైగా అనవసర విచారణవల్ల గతించిన మహారాణిపై మచ్చపడే అవకాశం ఉంది. తమ వంశ ప్రతిష్ఠకే కళంకం తెచ్చే ఈ విచారణ ఇంతటితో ముగించడమే మేలని తలచాడు రాజు.

మరుసటి రోజు సభలో దొంగకు కారాగార శిక్ష విధిస్తూ తమ పూర్వీకుల సంపద బయటికి తెచ్చిన ముసలమ్మకు కానుకలిచ్చి పంపవలసిందిగా తీర్పిచ్చాడు రాజు. "ఇక సాయింత్రం తను చెప్పబోయే కథ నెమరేసుకుంటూ సంతోషంగా ఇంటికి చేరుకుంది గరుడమ్మ.

for more books visit
www.greatertelugu.org





# లాభం

నారాయణపురంలో సత్తెయ్య అనే ఒక వ్యాపారి ఉండేవాడు. అతడికో పాడు గుణం వుండేది. అదేవిటంటే? ఆ ఊరిలో అందర్నీ హేళన చెయ్యడం. కానీ తన భార్య, కుమారులిద్దర్నీ ఆ వూరిలో ఎవరైనా హేళన చేస్తే మాత్రం సహించేవాడు కాదు.

ఒకనాడు సత్తెయ్య ఒక ముఖ్యమైన పని మీద మిత్రుడైన భూషయ్య ఇంటికి వెళ్ళాడు. పనికి సంబంధించిన మాటలు పూర్తయ్యాయి. ఫలహారాలు తీసుకునే సమయంలో భూషయ్య, సత్తెయ్యతో "ఇదుగోండి ఈ మధ్యనే ఈ పళ్ళాలు, కూరలు పెట్టుకునే గిన్నెలు కొన్నాము. అందంగా బాగున్నాయా?" చూపిస్తూ అడిగాడు. వెంటనే సత్తెయ్య "ఎంతసేపూ ఈ పనికిరాని చిప్పలకే డబ్బులు తగలెయ్యడం తప్ప, స్థిరంగా ఉండే వెండి, బంగారం వస్తువులు ఎవరూ కొనరు. ఇంటి నిండా వస్తువులున్నాయన్న మాటే గానీ, విలువలేనివెన్ని ఉంటే ఏమిటి?" అని భూషయ్యని హేళన చేశాడు. సత్తెయ్య మాటలకి, భూషయ్య దంపతులు చిన్న బుచ్చుకున్నా, అందులోనూ సత్యముందని అనుకున్నారు.

చాలా రోజులు గడిచాయి. భూషయ్య కుమార్తె వివాహానికి సత్తెయ్యని కూడా ఆహ్వానించాడు. వివాహం ఘనంగా జరిగింది. పెళ్లయ్యాక బంధువులు, మిత్రులు భూషయ్య వద్ద సెలవు తీసుకుని తమ తమ ఇళ్ళకు వెళ్ళిపోయారు. చివరగా మిత్రుడైన సత్తెయ్య మాత్రం మిగిలాడు. సత్తెయ్యతో, భూషయ్య "మీరన్నట్లు అప్పటి నుండీ పళ్ళాలు, గిన్నెలు, చిప్పలూ కొనడం మానేసి, వెండి, బంగారం కొన్నాను. ఇప్పుడు ఆడపిల్ల పెళ్ళికి పనికొచ్చాయి" తనకి ఆనాడిచ్చిన సత్తెయ్య సలహాని మెచ్చుకుంటూ చెప్పాడు.






for more books visit
www.greatertelugu.org



"మహా గొప్ప లేవయ్యా! అలంకారాలకి ఆర్భాటాలకి, సరదాలకి తప్ప, శాశ్వతంగా ఉండే గృహానికి పాటుపడడం లేదు. అద్దె ఇంట్లో పది సంవత్సరాల నుండీ మ్రగ్గుతున్నావు. సొంత గృహం కోసం నీవెప్పుడైనా ఆలోచించావా?" అని భూషయ్యని తన ధోరణిలోనే హేళన చేశాడు సత్తెయ్య. దాంతో కోపం వచ్చినా, ఆయన చెప్పిందాంట్లో నిజముందని మరో మాట చెప్పలేక, కుశల ప్రశ్నలవైపు మాటలు మళ్ళించి మిత్రుడ్ని సాగనంపాడు భూషయ్య.

మరికొన్ని రోజులు గడిచాయి. భూషయ్య కష్టపడి, ధనం కూడబెట్టి గృహనిర్మాణం చేశాడు. గృహప్రవేశ నిమిత్తం బంధువుల్ని మిత్రుల్ని ఊరిలో వున్న పెద్ద మనుషుల్ని, అందర్నీ ఆహ్వానించాడు.

అందరితోపాటూ సత్తెయ్య కూడా వచ్చాడు. గృహప్రవేశ కార్యక్రమాలు, విందు భోజనాలు పూర్తయ్యాక అందరూ కూర్చుని కబుర్లాడుకుంటున్నారు. అప్పుడు గృహప్రవేశానికి విచ్చేసిన గ్రామాధికారి "అయ్యా.... భూషయ్య గారూ అమ్మాయికి వివాహం చేశారు, ఇల్లు కట్టారు, ఇలా రెండు మహత్కార్యాలు సాధించడం..." అంటూ ఇంకా ఏవేవో పొగుడుతుండగా.... మధ్యలో భూషయ్య కలుగజేసుకుని "ఈ పొగడ్తలన్నీ మా మిత్రుడు సత్తెయ్యకి చెందుతాయి. ఎందుకంటే నేను చేసే ప్రతీ పనిని హేళన చేసి, అంతకన్నా గొప్పపని చేయమంటూ, ఒక మార్గం చూపేవాడు. ఆ హేళన నా అభివృద్ధికి ఎంతో ఉపయోగపడింద"ని చెప్పాడు.

విందు భోజనానికి వచ్చిన తదితర పెద్దలు కూడా "నిజమే! సత్తెయ్య అందర్నీ హేళన చేస్తుంటాడు. ఆ హేళన చాలామందికి లాభదాయకమైంది" అన్నారు.

"మా అబ్బాయి దారి తప్పి తిరుగుతున్న సమయంలో సత్తెయ్య హేళన చెయ్యగా, నేను శ్రద్ధ వహించి మా వాణ్ణి మంచి మార్గంలో పెట్టగలిగాను. ఇప్పుడు వాడు ప్రయోజకుడయ్యాడు" చెప్పారొకరు. "సాగు చెయ్యకుండా వదిలేసిన మా భూమిని సాగుచేసి, బాగుపడ్డాం. అందుకు కారణం సత్తెయ్య హేళన వలనే" చెప్పారింకొకరు.

"దైవ దూషణ చేసే మావాడు సత్తెయ్య హేళనతో మారి, భక్తితో పాటూ, వినయం-విధేయతలు కూడా అలవచ్చుకున్నాడు" చెప్పాడింకొకతను.

ఇలా అందరూ ఏక కంఠంతో సత్తెయ్య హేళన అందరికీ లాభదాయకమయ్యింది అనడంతో "నా హేళన వలన అందరూ బాగుపడి, నన్ను అభినందించడం ఆనందంగా ఉంది. కానీ! హేళన లేక నా కుమారులిద్దరూ పనికిరాకుండా పోయారు. ఈ విషయం తెలుసుకోవటానికి ఇంతకాలం పట్టింది. అందుకే అంటారు ఇంట గెలిచి రచ్చ గెలవమని" దిగులు పడుతూ అన్నాడు సత్తెయ్య.








# రైతు!నక్క!

అనగనగా ఒకరైతు, ఆయన దగ్గర చాలా కోళ్ళుండేవి. అతని యింటికి దగ్గరలోనే వున్న ఒక అడవిలో ఒక నక్క వుండేది, అది ఒక దొంగ. అది ఒక రాత్రివేళ వచ్చి రైతు కోళ్ళల్లో ఒకదానిని నోట కరుచుకుని పోయేది. రైతుకు అది నచ్చలేదు. ఆయనకు ఆ నక్కమీద బాగా కోపం, అందుకే ఆయన ఒక ఉచ్చు పన్నాడు. ఆ ఉచ్చులో ఆ నక్క చిక్కింది. ఆ రైతు వచ్చి ఆ నక్కను వలలోనించి విడదీసి "దొంగ భడవా! ఎన్నాళ్ళకు చిక్కావు!" అంటూ దాని తోకకు ఒక తాడు కట్టి, ఆ తాడుకు నిప్పటించి, దాన్ని వదిలేసాడు. పగ తీర్చుకోవటానికి.

ఆనక్క భయంతో పరుగులు పెట్టింది, దారి తప్పింది, దాంతో అది ఆ రైతు పంట పొలంలోకి వెళ్ళింది. ఆ పంట కోయటానికి సిద్ధంగా వుంది. ఆ నక్క తోకకు కట్టిన తాడు యింకా మండుతూనే వుంది. ఆ మంట అంటుకుని ఆ పొలమంతా తగలబడి కాలి బూడిద అయింది. దీన్నిబట్టి తెలుసు కోవలసిందేమిటంటే ప్రతీకారం తీర్చుకోవాలనుకోవడం పొరబాటు అని.




for more books visit
www.greatertelugu.org

# కలము

ఆరోజు నవంబరు ఒకటి ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంగా గ్రామపంచాయితీలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మీటింగ్‌లు జరుగుతున్నాయి. మీటింగ్‌లు పూర్తయిన తర్వాత గ్రామ సర్పంచ్ శివరామయ్యగారు వేదిక మీదకు వచ్చారు. రాగానే "సురేష్" అని పిలిచారు. సురేష్ వేదిక మీదకు వచ్చాడు.

"ఈ సురేష్‌కి వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. సురేష్‌కి కలం బహుమతిగా యిస్తున్నాను" అని సురేష్‌కి కలం యిచ్చాడు సర్పంచ్. అప్పుడు ఆ ప్రదేశమంతా చప్పట్లతో మారుమ్రోగింది. ఆ కార్యక్రమానికి వచ్చిన సురేష్ తండ్రి కృష్ణమూర్తికి చాల గర్వంగా ఉంది. కృష్ణమూర్తి ఇంటి చుట్టు పక్కల వాళ్ళకి ఈర్ష్యాద్వేషాలు మొదలయ్యాయి.

సురేష్ హైస్కూల్లో చేరాడు. పరీక్షల్లో ప్రతి సబ్జెక్టులో క్లాస్ ఫస్ట్ వస్తున్నాడు. సురేష్ తనకి బహుమతి యిచ్చిన కలమును ప్రాణంగా చూసుకుంటున్నాడు.

సురేష్ చదువులోనే కాదు ఆటలు బాగా ఆడతాడు. ప్రతిరోజు సాయంత్రం స్కూలు నుంచి రాగానే ఈతకి వెళ్ళటం సురేష్‌కి అలవాటు. ఇది అతని దిన చర్యలో ఒక భాగమయింది. సురేష్ అంటే సూర్యంకి ఈర్ష్యగా ఉంది. ఎందుకంటే సురేష్‌కి వ్యాస రచనలో ఫస్ట్ ప్రయిజ్ వచ్చిందని కలం యిచ్చారని, సురేష్‌కి ఫస్ట్ ర్యాంక్ వచ్చిందని అదీగాక సురేష్‌కి స్కాలర్‌షిప్‌కూడ వచ్చిందని తెలిసింది. అందుకని ఎలాగయినా సరేష్‌ని దెబ్బ కొట్టాలని చూస్తున్నాడు. సర్పంచ్‌గారు యిచ్చిన కలం అంటే సురేష్‌కి ప్రాణం. ఆ కలముతో రాస్తేనే సురేష్‌కి ఫస్ట్ ర్యాంక్ వస్తుందని అనుకున్నాడు. గొప్పదనం అంతా ఆ కలముదే అనుకున్నాడు అందుకే ఎలాగయినా ఆ కలం కాజేయ్యాలని సూర్యం అనుకున్నాడు. ఆ రోజు సురేష్ రోజులాగా





సాయంత్రం స్కూలు నుంచి రాగానే ఈతకి బయలుదేరాడు. ఇంతలో అతని ఫ్రెండ్స్ సురేష్ యింటికి వచ్చి "త్వరగా రా...! సురేష్!" అని పిలిచారు.

"వస్తున్నా!" అని హడావుడిగా బయటికి వచ్చాడు సురేష్. "సురేష్! నీ కలం యివ్వరా హోమ్‌వర్క్ చేసుకుని యిస్తాను!" అడిగాడు సూర్యం. "ఈతకి నువ్వు రావటం లేదా?" అడిగాడు సురేష్. "లేదు! ముందు వర్క్ చెయ్యాలి. నువ్వు ఈతనుంచి రాగానే నీ కలం యిస్తాను. యివ్వరా సురేష్!" మరోసారి అడిగాడు సూర్యం. "నీ కలమేమయిందీ!" అడిగాడు సురేష్. "పోయిందీ!" అబద్ధం చెప్పాడు సూర్యం. "సరే యిస్తాను కానీ, నా కలం జాగ్రత్తగా తిరిగి యివ్వాలి. ఆ కలము అంటే నాకు చాలా ఇష్టం!" అన్నాడు సురేష్. "అలాగే తప్పకుండా నువ్వు ఈత నుంచి తిరిగి రాగానే నీ కలం నీకు యిస్తాను!" అన్నాడు సూర్యం. "అయితే తెచ్చి యిస్తానుండు!" అని లోపలికి వెళ్ళి కలం తెచ్చి సూర్యంకి యిచ్చాడు సురేష్.

అప్పుడు అక్కడ స్కూలు మిగతా పిల్లలు చాలామంది ఉన్నారు. సూర్యం తప్ప మిగతా పిల్లలు అందరు కలిసి ఈతకి వెళ్ళి వచ్చారు. రాగానే సూర్యం యింటికి వెళ్ళి "నా కలం నాకు యివ్వు!" అడిగాడు సురేష్. "నువ్వు నాకు కలము ఎప్పుడిచ్చావు!" అడిగాడు సూర్యం. "అదేమిటీ నేను ఈతకు వెళ్ళే ముందు నువ్వు అడిగి తీసుకున్నావుగా!" అన్నాడు సురేష్. "అబద్ధం! నేను నిన్ను కలం అడగలేదు. నువ్వు యివ్వలేదు!" అన్నాడు సూర్యం.

నిశ్చేష్టుడయ్యాడు సురేష్. ఇంత మోసం చేస్తాడని ఊహించలేకపోయాడు సురేష్. ఆ కలము అంటే సురేష్‌కి ప్రాణం. బిక్క మొహంతో మెల్లగా అక్కడ నుంచి కదిలాడు సురేష్.

సురేష్‌ని చూచి జాలిపడ్డారు ఫ్రెండ్స్ అందరు. రఘు సురేష్ సూర్యంకి కలం యివ్వడం చూచాడు. రఘునే కాదు స్కూలు పిల్లలు చాలామంది చూశారు. సూర్యం అబద్ధం ఆడుతున్నాడని తెలుసుకున్నాడు రఘు. అంతేకాదు సూర్యంకు

for more books visit
www.greatertelugu.org







సురేష్ కలం అంటే చాలా యిష్టం, ఎలాగయినా ఆ కలం కాజేయ్యాలని, ఆ కలంతో రాస్తేనే సురేష్‌కి ఫస్ట్ ర్యాంక్ వస్తుందని, ఆ కలం లేకుంటే సురేష్‌కి ఫస్ట్ ర్యాంక్ రాదని, ఆ కలంతో నేను రాస్తే, నాకు ఫస్ట్ ర్యాంకు వస్తుందని ఆ ఉద్దేశంతోనే ఆ కలం కాజేసాడని రఘు తెలుసుకున్నాడు. ఎలాగయినా సురేష్ కలం సురేష్‌కి యిప్పించాలని నిర్ణయించుకున్నాడు. ఎలా యిప్పించాలా అని ఆలోచిస్తున్నాడు అతనికి మెరుపులాంటి ఆలోచన అతని బుర్రలో తళుకున్న మెరిసింది.

మర్నాడు రఘు స్కూలుకి రాగానే "సురేష్ ఇదిగో నీ కలం యిక్కడ దొరికింది" అని సురేష్‌ని పిలిచి ఇచ్చాడు. "ఏది ఎక్కడ ఉంది!" అని సంతోషంగా రఘు దగ్గరకు వచ్చాడు సురేష్. గబగబా అందరు అక్కడికి వచ్చారు. రఘు రెండు చేతులు వెనక్కి పెట్టుకుని, నీ కలం పారేసుకుని, సూర్యంకి యిచ్చానని అబద్ధం చెప్పటం తప్పుకదూ" అన్నాడు రఘు. "నేను అబద్ధం చెప్పలేదు. నేను సూర్యంకి కలం యిచ్చాను. అప్పుడు స్కూలు పిల్లలు చాలా మంది ఉన్నారు కూడా నువ్వూ ఉన్నావుగా!" సూర్యం వైపు చూస్తూ అన్నాడు సురేష్.

సూర్యం చూపు రఘు మీద ఉంది. తన దగ్గర ఉన్న సురేష్ కలం రఘు దగ్గరకు ఎలా వచ్చింది అని ఆలోచిస్తున్నాడు వెంటనే తన జేబులో నుంచి సురేష్ కలం తీసుకుని "సురేష్! కలం నా దగ్గరుంది. మరి నీకు దొరికిన కలం ఎవరిది!" అడిగాడు సూర్యం అమాయకంగా. "నీ కలం నాకు ఎప్పుడు యిచ్చావు! నేను ఎప్పుడు తీసుకున్నాను" అని. నిన్న అందరి ముందు అన్నావుగా మరి ఇప్పుడు సురేష్ కలం నీ దగ్గరకు ఎలా వచ్చింది. చూడు సూర్యం మనం అందరం ఫ్రెండ్స్. అందరం కలిసి మెలిసి ఉండాలిగానీ, ఇలాంటి పనులు చెయ్యొచ్చా నువ్వు ఫ్రెండ్‌వని సురేష్ నువ్వు అడగగానే కలం నీకు ఇస్తే అది కాజెయ్యాలనుకోవటం తప్పు కదూ. ఇలాంటి పనులు. ఎప్పుడు చెయ్యకూడదు" అన్నాడు రఘు.

for more books visit
www.greatertelugu.org

"సారీరా సురేష్!" అని అపరాధిలా తలవంచుకున్నాడు సూర్యం. సురేష్ కలం సురేష్‌కి యిచ్చాడు. సురేష్ ముఖం మతాబులా వెలిగి పోయింది. పోయిన తన కలం తనకు వచ్చినందుకు ఎంతో మురిసిపోయి రఘుకి థ్యాంక్స్ చెప్పాడు. "చూడు సురేష్! సూర్యంకి నీ కలం అంటే చాలా యిష్టం, అంతేకాదు ఆ కలంతో నువ్వు పరీక్ష రాస్తే ఫస్ట్ ర్యాంక్ వస్తుందని, ఆ కలం లేకపోతే నీకు ఫస్ట్ ర్యాంక్ రాదనే భ్రమలో ఉన్నాడు. అందుకే ఆ కలం కాజేసాడు!" అని చెప్పాడు రఘు. "ఆ కలమంటే నాకు యిష్టమే కానీ సూర్యంకి ఇంత యిష్టమని నాకు తెలియదు సరే నేనే సూర్యంకి కలం యిస్తున్నాను. ఈ కలంతోనే ఈ సంవత్సరం ఎగ్జామ్ వ్రాయమను!" అని తనకలం సూర్యంకి యిచ్చాడు సురేష్ "థ్యాంక్స్‌రా సురేష్! థ్యాంక్ యూ సోమచ్!" అన్నాడు సూర్యం. అందరూ సురేష్ మంచితనానికి ముగ్ధులయ్యారు.






for more books visit
www.greatertelugu.org



# శ్రీమతి తెలివి!

ధనపురం అనే ఊరిలో గోపాలం అని ఒకరు ఉండేవాడు. అతను కాస్త మెతక మనస్తత్వం కలవాడు. అతని భార్య కామాక్షి తెలివైనది. ఒకరోజు గిరీశం అనే బ్రాహ్మణుడు – గోపాలం దగ్గరకొచ్చి, అయ్యా! మాది పక్కనున్న వెంకటాపురం. పని మీద ఈ ఊరికి వచ్చాను. ఈ ఊరి వాతావరణం నాకు నచ్చింది. అందుకని ఇక్కడ ఉండాలనుకున్నాను. మీ ఇల్లు ఖాళీగా ఉందని విన్నాను – ఇస్తారా? అని అడిగాడు.

అందుకు గోపాలం ఇల్లు ఖాళీగానే ఉంది కాదు, ఆ ఇంటితో నెల రోజుల తర్వాత అవసరమొస్తుంది అన్నాడు. అందుకు గిరీశం ఒక నెల రోజులలోపు మీ ఇంటిని ఖాళీ చేసి వేరే ఇంటిలో చేరిపోతాను. దయయుంచి ఈ ఒక్కనెల ఇంటిని అద్దెకివ్వండి అని వేడుకున్నాడు. సరేకాని నెల రోజుల తర్వాత నీవింటిని ఖాళీ చేయకపోతే నేను చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది. నా కూతురు వివాహానికై వచ్చే బంధువుల కోసం ఆ ఇల్లు కావాలి అని అన్నాడు గోపాలం. మీరింత తగా చెప్పాలా? నెల రోజులలోపే ఖాళీ చేస్తాను అంటూ అద్దె ఇంట్లో మూటాముల్లెతో చేరిపోయాడు గిరీశం.

నెల రోజులు ఇట్టే గడిచిపోయింది. ఈ నెల రోజులలో గిరీశం గమనించిన గోపాలంకు అనుమాన మొచ్చింది. గిరీశం ఖాళీ చేసేట్టు లేడని, నెలరోజులయిన తరువాత గోపాలం బంధువులు ఒక్కొక్కరు రాసాగారు. ఇల్లు అత్యవసరంగా కావాలి. నువ్వు నెల రోజులు తరువాత ఖాళీ చేయాలనే ఉద్దేశంలో లేవు. త్వరగా ఖాళీ చేసెయ్ అన్నాడు. అలా అంటారేమిటండీ, నేను వేరే ఇంటి కోసం ఎన్నో చోట్ల వెదుకుతున్నాను. దొరకగానే ఖాళీ చేస్తాను. ఒకటి రెండు రోజుల్లో తప్పక ఖాళీ చేస్తాను అన్నాడు గిరీశం. రెండు రోజులు కదా అని ఎలాగో సర్దుకున్నాడు గోపాలం. గిరీశం ఏమిటయ్యా ఖాళీ చేస్తానని ఇంకా చేయలేదేం? అని బంధువులు అడిగారు గిరీశంను. అంతే గిరీశం అంత ఎత్తున లేచాడు. ఏమిటండీ







మాట మాటకీ నామీదికొస్తున్నారు. నేను ఈ ఇంటిని ఖాళీ చేయను. ఏం చేసుకుంటారో చేసుకో పొండి అని కొప్పడ్డాడు. పాపం. గోపాలం బిక్క మొగమేసుకుని భార్య దగ్గరకొచ్చాడు. భర్త దిగాలు పడిఉండడం గమనించిన కామాక్షి ఏమండీ! అలా ఉన్నారు? అని అడిగింది. అందుకు గోపాలం, మనింట్లో అద్దెకు దిగిన గిరీశం ఇల్లు ఖాళీ చేయనంటున్నాడే. బంధువులతో మన ఇల్లంతా నిండిపోయింది. ఇంకా చాలామంది రావాలి. వాళ్లుకూడా వస్తే వాళ్లకి సరైన సౌకర్యం కల్పించలేకపోతే బాగుండదేమరి. గిరాశంను ఖాళీచేయమంటే నేను ఖాళీ చేయను ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని అన్నాడు. ఇప్పుడేం చేయాలో నాకేం అర్థం కావడం లేదు అని అన్నాడు.

అంతా విన్న కామాక్షి మీ మనస్తత్వం తెలుసుకుని అందరూ మిమ్మల్ని మోసం చేయాలని చూస్తున్నారు. గిరీశంకు సరైన బుద్ధి చెబుతాను. చూడండి అంది. అదే రోజు గిరీశం భోం చేద్దామని పీట మీద కూర్చున్నాడు. అంతే ఎక్కడి నుంచి వచ్చిందో గిరీశంకు తెలియదుకాని భయంకరమైన చేపలు కాల్చే వాసన. ఆ వాసనను పీల్చ లేక గిరీశం ముక్కులు బద్దలు కాసాగాయి. బయటికి వచ్చిన గిరీశంకు అక్కడ కామాక్షి చేపలను కాల్చుతూ కనిపించింది. ఆ వాసనే ఇప్పుడు వస్తూంది. ఆ పూటకు అక్కడ ఉండలేక హోటల్‌కి వెళ్లి భోం చేశాడు. ఆ రాత్రికి నిద్రపోబోయిన గిరీశంకు కిటికీలో పచ్చి మాంసం ముక్కలుండటం చూసి భరించలేక లాడ్జిలోకి వెళ్లిపడుకున్నాడు. మరునాడు గిరీశం కోపంతో కామాక్షి వద్దకు వెళ్లి, ఏమండీ! మీరు చేసేది ఏమైనా బాగుందా? మీ ఇంట్లో చేస్తున్న పదార్థాల వాసన భరించలేకున్నాను. ఒక రోజు అయితే ఫర్వాలేదు. ప్రతిరోజూ ఈ వాసన భరించలేను అన్నాడు. కామాక్షి కోపంతో ఇది మా ఇల్లు నా ఇష్టమైనది వండుకుంటాను. నన్ను తినవద్దని చెప్పడానికి నీవెవరు? నీకు ఇష్టం వుంటే ఈ వాసన భరిస్తూ ఇంట్లో వుండు. లేదా తక్షణం ఇల్లు ఖాళీ చేసి వెళ్లు అన్నది. గిరీశం ఏమీ మాట్లాడకుండా ఇంటిలోకి వెళ్లిపోయాడు. అది చూసి కామాక్షి మనసులో నవ్వుకుంది.

for more books visit
www.greatertelugu.org




ఇలా ప్రతిరోజూ జరుగుతుండటంతో గిరీశం ఆ ఇంట్లో ఇక ఉండలేకపోయాడు. ఒకరాత్రి ఎవరికీ చెప్పకుండా మూటా, ముల్లె సర్దుకుని ఆ ఇంట్లోంచి ఉడాయించాడు గిరీశం. తన భార్య వేసిన పథకం పారినందుకు సంతోషించిన గోపాలం కామాక్షిని ఎంతో పొగిడాడు. తరువాత ఏ ఇబ్బందీ లేకుండా వచ్చిన బంధువులందరికీ సరైన సౌకర్యాలు చేసి, కూతురి వివాహం ఘనంగా జరిపించారు గోపాలం, కామాక్షి దంపతులు.



for more books visit
www.greatertelugu.org



# మారు వేషం!

ఒకప్పుడు మగధరాజ్యాన్ని చంద్రసేనుడు పరిపాలించాడు. అతడికి తన మంత్రి అయిన బారాకాసుడి మీద అంతులేని నమ్మకం వుండేది. నిజానికి బారాకాసుడు మంచివాడు కాదు. చాటుగా దొంగలతో చేతులు కలిపి, దోపిడీలు చేయించి వాటిల్లో భాగాలు తీసుకుంటూ వుండేవాడు.

ఒకరోజున చంద్రసేనుడు మారువేషంలో ప్రజాజీవనం ఎలా సాగుతోందో చూద్దామని ఎవరికీ తెలియకుండా బయలుదేరాడు. సరిగ్గా ఆ సమయంలో ఒక దొంగను కొంతమంది తరుముకొస్తున్నారు. దొరికిపోతాననే భయంతో దొంగ తన దగ్గర వున్న నగలు చంద్రసేనుడి మీదకు విసిరి పారిపోయాడు. వెనకగా వస్తున్న గ్రామస్థులు చంద్రసేనుణ్ణి చూసి అతడే దొంగ అనుకుని బంధించారు.

తాను దొంగను కాదని, దొంగ తన మీద నగలు విసిరి పారిపోయాడని చంద్రసేనుడు విన్న వించుకున్నాడు. అయినా గ్రామస్థులకు నమ్మకం ఏర్పడలేదు. అతడు చాలాసార్లు తాను దొంగనుకాదని అనటంతో "అయితే నీవు ఎవరివో చెప్పు" అని అడిగారు.

చంద్రసేనుడికి తాను మహారాజునని చెప్పి బయటపడటం యిష్టం లేదు. "నేను పొరుగూరు నుంచి వస్తున్నాను. ఈ దేశపు మంత్రిగారైన బారాకాసులవారు మాకు బంధువులు. కావాలంటే ఆయన దగ్గరకు వెళదాం పదండి" అన్నాడు.

ప్రజలు అతడిని వదలకుండా బారాకాసుడి దగ్గరకు తీసుకొచ్చి "అయ్యా! ఈయన దొంగ తనం చేసి పారిపోతుండగా పట్టుకున్నాం. కాని తాను దొంగను కాదని, మీ బంధువుననీ చెబుతున్నాడు నిజమా?" అని అడిగారు బారాకాసుడికి ఆ ఊళ్ళో దొంగలందరూ క్షుణ్ణంగా తెలుసు. కాని ఈ కొత్త దొంగ ఎవరో అర్థంగాక అతడి వంక పరీక్షగా చూశాడు. మంత్రి తనని గుర్తించాలనే వుద్దేశంతో రాజు

అతడికి కన్ను గీటాడు. తన ముందే కన్ను గీటే దొంగను చూసేసరికి బారాకాసుడికి ఆశ్చర్యం కలిగి "ఇతడు మాకు బాగా కావలసినవాడు. మీరేదో పొరబడి వుంటారు. వదిలి పెట్టండి" అన్నాడు.

ప్రజలు వదిలేసి వెళ్ళగానే బారాకాసుడు చంద్రసేనుని చెయ్యి బలంగా పట్టుకుని, "ఎవరు నువ్వు? ఏ వూరునించి వచ్చిన దొంగవి?" అని అడిగాడు. బారాకాసుడు తనని గుర్తించలేదనే సంగతి రాజుకి అర్థమయింది అటువంటప్పుడు అతడు తనని దొంగ కాదని ఎందుకు వదిలించాడో అర్థం కాలేదు. చంద్రసేనుడు భయపడినట్లు నటించి, "నేను కాశీరాజ్యాన్నించి వచ్చాను. నా పేరు విక్రముడు" అని జవాబిచ్చాడు. "మీ రాజ్యంలోనే గాకుండా, పొరుగు రాజ్యంలో కూడా దొంగతనం చెయ్యాలని వచ్చావంటే నీవు దుస్సాహసివై వుండాలి. నీ సాహసానికి తగిన పని చెబుతాను. చెయ్యగలవా?" అని అడిగాడు బారాకాసుడు.

"తప్పకుండా చేస్తాను ప్రభూ!" అన్నాడు చంద్రసేనుడు. బారాకాసుడు చాలా సంతోషించి "ఆ పని ఏమిటో రెండు రోజులు పోయాక చెబుతాను. అంతవరకూ నీవు మా యింట్లో విశ్రాంతి తీసుకో" అని చెప్పి 'పద్మావతీ!' అని కేక వేశాడు. లోపల నుండి ఓ యుక్త వయస్కురాలు వీధిలోకి వచ్చి మారువేషంలో వున్న చంద్రసేనుడిని చూసి "ఎవరితను?" అని అడిగింది.

"దూరదేశాన్నించి వచ్చాడు. మన బంధువు. లోపలకి తీసుకెళ్ళి భోజనం వడ్డించు" అని చెప్పి "ఇతడి పేరు విక్రముడు. ఈమె నా చెల్లెలు పద్మావతి అతడిని లోపలకు తీసుకెళుతూనే" అంది. చంద్రసేనుడు కూర్చునేందుకు పక్క గదిలోకి వచ్చాడు. అక్కడ మంచంగానీ, చాపగానీ ఏమీ లేవు. మరి, పద్మావతి తనని ఎందుకు ఆ గదిలోకి పంపిందో అతడికి అర్థంకాలేదు.

అరగంట తరవాత ఆమె తిరిగి వచ్చి చంద్రసేనుడి వంక చూసి, "నిన్ను కూర్చోమని చెప్పాను కదా, కూర్చోలేదేం?" అని అడిగింది. "ఈ గదిలో ఏమీలేనిదే ఎలా కూర్చునేది?" అన్నాడు చంద్రసేనుడు.





అందుకు పద్మావతి పరిహాసంగా నవ్వి, "యోగ్యులైనవారికే ఆసనాలు. నిన్ను యిక్కడ నేలమీద కూర్చోనిచ్చినా అదృష్టవంతుడవే! కూర్చో" అన్నది. తరవాత అతడి ముందు ఒక విస్తరి పరచి, అందులో అన్నానికి బదులుగా సున్నం వడ్డించి "కడుపునిండా తిను. ఆకలి తీరుతుంది" అంది. చంద్రసేనుడికి ఆమె ధోరణి పూర్తిగా అర్థంగాక "మీ అన్నగారు నన్ను ఎంతో గౌరవంగా చూడమన్నారు. నీవు నన్ను ఎందుకు యిలా అవమానపరుస్తున్నావు?" అని అడిగాడు.

"పొరుగూరునుండి వచ్చినప్పటికీ నీకు యీ దేశపు మహారాజు గురించి తెలిసే వుంటుంది. ఆయన ఆయన మంత్రిని, ప్రజల్ని కన్న బిడ్డల్లాగా చూస్తూ వుంటాడు. అయినా ప్రజల్లో కొందరు దొంగతనాలకు బయలుదేరగా, మా అన్నవారికి మద్దతునిస్తున్నాడు. నిన్ను గౌరవించమంటే అన్నం బదులు సున్నం దేనికి పెట్టావని అడిగావు. రాజు గౌరవిస్తుంటే మా అన్న కృతజ్ఞుడుగా వుండటానికి బదులు కృతఘ్నుడుగా దేనికి వుంటున్నాడో, నీకు అన్నం బదులు సున్నం కూడా అందుకే పెట్టాను" అంది పద్మావతి.

రాజభక్తి గల పద్మావతిని చూసేసరికి చంద్రసేనుడు పరవశుడయ్యాడు. బారాకాసుడు తనకి నమ్మకద్రోహం చేస్తున్నాడని గ్రహించాక అతడికి ఎలాగైనా బుద్ధి చెప్పాలని నిశ్చయించుకున్నాడు.

ఆ సాయంత్రం బారాకాసుడు రాజకొలువు నుండి తిరిగి వస్తూనే, దొంగ వేషంలో వున్న చంద్రసేనుడిని చూసి "మహారాజు యివ్వాళ రాజసభలోకి రాలేదు. ఆయన కోటలోకూడా లేదని నా అనుమానం. అప్పుడప్పుడూ ఆయన మారువేషాలతో ప్రజల్లోకి వెళుతూవుంటాడు. మనకి యిదే మంచి అవకాశం. నేను కోటలో వుండి ఆకస్మాత్తుగా కడుపు నొప్పి వచ్చినట్లుగా నటిస్తాను. నీవు వైద్యునిగా కోటలో ప్రవేశించి నాకు మందు యిచ్చినట్టుగా నటించు. నీ మందు పనిజేసి బాధ తగ్గిపోయినట్టు నేను నటిస్తాను. దాంతో నీవు మంచి వైద్యుడవనే

for more books visit
www.greatertelugu.org







నమ్మకం కోటలో రాజకుటుంబీకులకు ఏర్పడుతుంది. చంద్రసేన మహారాజుకి ఒక పిచ్చి చెల్లెలున్నది. ఆమెకు పిచ్చినయం చేస్తానని ఒప్పుకో. నీకు వొంటరిగా పిచ్చి మనిషిని కలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. కావాలని నీవు గది తలుపులు తెరిచి వుంచి ఆ పిచ్చి మనిషిని వదిలేయ్. ఆమె కోట అంతా పరుగులు తీస్తుంది. ఆమెను పట్టుకునే నెపంతో నీవూ ఆమె వెనక పరుగు తీయి. ఆమె రాజుగారి గదిలోకి వెళ్ళినప్పుడు నీవూ ఆ గదిలోకి వెళ్ళి రాజుగారి తలగడ కింద వుండే తాళాల గుత్తి జేబులో వేసుకో. ఆ తాళాలతో ఖజానా తలుపులు తెరిచి వజ్ర వైఢూర్యాలు మనం సమానంగా పంచుకోవచ్చు" అన్నాడు.

చంద్రసేనుడు అలాగేనని తల ఆడించాడు. బారాకాసుడు తిరిగి హడావిడిగా రాజ కొలువుకి వెళ్లిపోయాడు. చంద్రసేనుడు వైద్యుడి వేషం వేసుకునేందుకని లేవబోగా పద్మావతి అతడికి ఎదురుగా వచ్చి "అంతా విన్నాను. నీవు ఏమి చెయ్యబోతున్నావు?" అని అడిగింది. "నేను వైద్యుడి వేషం వేసుకుని వెళ్ళకపోతే మీ అన్నగారికి కోపం రావచ్చు. ఆ తరవాత ఏదో నేపంతో ఆయన నన్ను చంపించవచ్చు. నాకు ప్రాణహాని లేకుండా, రాజుగారికి అపకారం జరగకుండా [illegible]ైనా ఉపాయం చెప్పు. నీవు ఏది చెబితే అది చేస్తా[illegible]ని ఒక షరతు, నాలో చెడ్డతనాన్ని వదిలేసి మంచిని అలవరుచుకున్నందుకు నీవు నన్ను వివాహమాడవలసి వుంటుంది" అన్నాడు చంద్రసేనుడు.

అతడిని వివాహమాడటానికి ఆమెకు ఎటు వంటి అభ్యంతరం లేదు. కానీ ఒక దొంగని వివాహమాడటానికి తన అన్న ఒప్పుకుంటాడో, లేదోనని మాత్రం ఆమెకు అనుమానంగా వుంది. ఆ విషయం చంద్రసేనుడితో చెప్పేసరికి "మీ అన్నను ఒప్పించి వివాహమాడే బాధ్యత నాది. ఇంతకూ యిప్పటి పరిస్థితిని దాటేసే మార్గమేమిటో చెప్పు" అన్నాడు.

for more books visit
www.greatertelugu.org

"నీవు వెళ్ళకపోతే మా అన్నయ్యకు కోపం వచ్చే మాట నిజం. ఆ తరువాత నిన్ను ఏదోనెపంతో చంపించే మాటకూడా నిజం. కాబట్టి నీవు వైద్యుడి వేషం వేసుకుని కోటకు వెళ్ళు. మా అన్న చెప్పిన విధంగా రాజ శయనాగారం నుండి తాళాల గుత్తి అపహరించేలోపల ఒక పని మాత్రం చెయ్యి" అంటూ ఆమె లోపల నుండి గంపలతో నగలు తీసుకొచ్చి, ఒక జాబితా అతడి చేతికి అందిస్తూ "ఇవన్నీ మా అన్న కొల్లగొట్టించిన నగలు. ఎవరివి ఏవేవి నగలో యీ జాబితాలో వున్నాయి. అవి వారి వారికి అందజేసి నీవు కోటకు దొంగతనానికి వెళ్ళు. నీకు శుభం చేకూరుతుంది" అంది.

"ఈ నగలు నేను ఎత్తుకు పారిపోతే ఏం జేస్తావు?" అని అడిగాడు చంద్రసేనుడు. పద్మావతి నవ్వి "నీవు పారిపోవని తెలిసే యివి యిస్తున్నాను" అంది.

"ఎలా తెలుసు?" అన్నాడు ఆశ్చర్యంగా చంద్రసేనుడు. "మనం వివాహమాడేందుకు నిశ్చయించుకున్నాం. ఎటువంటి దొంగైనా మంత్రిగారి బావమరిది కావాలని కోరుకుంటాడుగాని, యీ దొరికిన కొద్దిపాటి నగలతో సంతృప్తి పడడు. కాబట్టి నీవు నీ పాతబుద్ధి వదలకపోయినా, యీ నగలు మాత్రం ఎత్తుకువెళ్లవని నమ్మకముంది" అంది పద్మావతి. చంద్రసేనుడు ఆమె తెలివికి మనస్సులో సంతోషించాడు. నగలు తీసుకుని, జాబితా ప్రకారం అతడు ఎవరి సొమ్ము వారికి అప్పగించాడు. "ఎవరు నాయనా నీవు! ఈ నగలు నీ చేతికి ఎలా వచ్చాయి?" అని అడిగారు ప్రతి ఒక్కరూ.

"నన్ను 'గ్రాహి' అంటారు. ఎవరి యింట్లో ఏ వస్తువు పోయినా అది ఎవరు ఎత్తుకుపోయారో, ఎక్కడ వున్నదో నాకు గ్రహింపు ఏర్పడుతూ వుంటుంది. వాటిని సేకరించి ఎవరి వస్తువులు వారికి చేర్చమని మా గురువుగారి ఆజ్ఞ" అని చెప్పాడు. నగలిచ్చేటప్పుడు అలా చెప్పమని పద్మావతి చెప్పడంవల్ల చంద్రసేనుడు ఆ విధంగానే చెప్పుకుంటూ వెళ్ళాడు.

for more books visit
www.greatertelugu.org





చివరకు అతడు కోటకు చేరి బారాకాసుడికి కడుపు నొప్పికి చికిత్స చేసినట్టు నటించాడు. ఆ తరవాత రాజుగారి పిచ్చి చెల్లెలికి వైద్యం చేసేనెపంతో రాజయనాగారంలోకి వెళ్ళి తాళాలగుత్తి కాజేసి, మంత్రికి యిచ్చాడు. ఆ రాత్రికి రాత్రి రాజ ఖజానాలో దొంగతనం జరిగి అనేక విలువగల వస్తువులు మాయమయ్యాయి. మరునాటికి కోటలో దొంగతనం జరిగిందని రాచనగరంతా పొక్కిపోయింది.

దాంతోపాటు 'గ్రాహి' అనే వాడొకడున్నాడని, అతడికీ దొంగతనాలను గురించి తెలిసిపోతూ వుంటుందనీ రాజుగారు అతడిని పిలిపించి నిజం తెలుసుకోకపోరనీ కూడా పుకారు బయలు దేరింది. మంత్రి 'గ్రాహి' సంగతి వినగానే చెల్లెల్ని పిలిచి నగలు సంగతి అడిగాడు. "అవి నీవు ఎక్కడ పెట్టావో అక్కడే వుండాలి. నాకు ఏమీ తెలియదు" అంది ఆమె.

బారాకాసుడు కంగారుగా తన నగల పెట్టెను చూసుకుని, అందులో నగలన్నీ మాయమవటం చూసి గుండెలు బాదుకున్నాడు. "ఆ గ్రాహి అనే వాడొచ్చాడంటే రాజ ఖజానాలో కాజేసిన వాటిని కూడా పట్టుకుపోతాడు! నా వాటా నాకు పంచియిచ్చెయ్. నేను వెళ్ళిపోతాను" అంటూ దొంగవేషంలో వున్న చంద్రసేనుడు బారాకాసుడిని తొందరచేశాడు.

ఈ 'గ్రాహి ఎవరో ఎంత తల పగలగొట్టుకున్నా బారాకాసుడికి బోధపడలేదు. వీధిలో ఎవరి నోటివెంట విన్నా 'మా నగలు దొరికా' యంటే మా నగలు దొరికాయని సంతోషిస్తూ చంకలు కొడుతూ 'గ్రాహి'ని గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు. బారాకాసుడికి గ్రాహి అంటే ఒక రకమైన భయం ఏర్పడింది. రాజు సమయానికి నగరంలో లేడుగాని, లేకపోతే యీ సరికి గ్రాహిని రప్పించి ఖజానా దొంగలెవరో తెలుసుకునేవాడనుకున్నాడు. గ్రాహి బాధ తప్పుకుని ఖజానా సొమ్ము దక్కించు కోటానికి బారాకాసుడికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే, పొరుగు





for more books visit
www.greatertelugu.org



రాజ్యపు దొంగనని చెప్పుకుంటున్న చంద్రసేనుడికి ఖజానా నుంచి కాజేసిన సంపద అంతా యిచ్చి, "ఇదంతా మీ రాజ్యం పట్టుకుపోయి కొన్ని రోజుల పాటు నీ దగ్గర వుంచు, ఆ తరనాత నేను వచ్చి నా వాటా తీసుకుంటాను" అన్నాడు. చంద్రసేనుడు సరేనని మొత్తం అంతా మూట గట్టి బయలుదేరబోయాడు. పద్మావతి అతడిని చాటుగా కలుసుకుని, "గ్రాహి వేషంతో నీవు కోటకి వెళ్ళి యీ ఖజానా సంపద అంతా అందజేసిరా. అప్పుడు మా అన్నయ్య గ్రాహిని గురించి మరింత భయపడి యిక దొంగతనాల జోలికి పోడు" అంది.

చంద్రసేనుడు నవ్వి, "నేనంత వెర్రివాణ్ణికాను. ఇంత సంపద సంపాదించాలంటే నా జన్మ అంతా సరిపోదు. కావాలంటే నీవు నాతో వచ్చేయ్. మనం మా రాజ్యంలో సుఖంగా బతుకుదాం" అన్నాడు. అతడలా రంగు మారుస్తాడని పద్మావతి ఊహించలేదు. అమాంతం ఆమె బొడ్డునించి కత్తితీసి చంద్రసేనుడి మీదకు దూకింది. చంద్రసేనుడికి ఆమెను ఎదుర్కోక తప్పలేదు. ఇద్దరి మధ్య చాలాసేపు పెనుగులాట జరిగింది. చివరకు చంద్రసేనుడు ఆమెను ఓడించి ఓ చెట్టుకు కట్టేసి పారిపోయాడు.

మరీ కాసేపట్లో కోటనించి బారాకాసుడి కోసం కబురు వచ్చింది. అతడితోపాటు అతడి చెల్లెల్ని కూడా తీసుకురావలసిందిగా రాజు, భటుల్ని పంపించాడు. అన్నా చెల్లెళ్ళు కోటలోకి వచ్చేసరికి చంద్రసేన మహారాజు ఒక పెద్ద బల్లముందు కూర్చుని వున్నాడు. బల్లమీద క్రితం రాత్రి ఖజానా నుంచి పోయిన సంపద అంతా రాశిగా పోయబడి వుంది. బారాకాసుడు ఆ సంపదను చూస్తూనే తేలుకుట్టినట్టు అయిపోయాడు.

మహారాజు మంత్రిని చూస్తూనే "ఎవరో గ్రాహి అట, కాశీ రాజ్యపు దొంగ, మన సంపద ఎత్తుకు పోతుంటే, అతడినుండి లాక్కుని తెచ్చి యిచ్చి వెళ్ళాడు. కోటలో ఉన్నత పదవిలో వాళ్ళే యీ దొంగతనం జరిపించారని కూడా చెప్పాడు"








అన్నాడు. బారాకాసుడి మొహం వెల వెల బోయింది. "మహామంత్రీ! ఆ ఇంటి దొంగ ఎవరై వుంటారో మీరు తీవ్రంగా ఆలోచించనవసరం లేదు. మీ చెల్లెలికి ఆ దొంగ ఎవరో తెలుసుననీ, ఆమెని అడిగి తెలుసుకోమని కూడా గ్రాహి చెప్పి వెళ్ళాడు. మీ చెల్లెల్ని ప్రశ్నించేందుకు నాకు ఏకాంతం కలిపించండి" అన్నాడు చంద్రసేనుడు.

గ్రాహి పేరెత్తినప్పుడే పద్మావతికి అనుమానం కలిగి రాజు కళ్ళల్లోకి చూసింది. అవే కళ్ళు-అదే అందం. ఆ కాశీరాజ్యపు దొంగ చంద్రసేన మహారాజేనని ఆమె గుర్తించింది. బారాకాసుడు బయటకు వెళ్ళగానే పద్మావతి సిగ్గుతో తల వాల్చింది.

మహారాజు ఆమె పక్కకుచేరి, "ఏం దేవీ! మాట్లాడవేం?" అన్నాడు ఆమె భుజం మీద చెయ్యివేసి. మహారాజు చెయ్యిపడగానే పద్మావతి పులకరించింది. ఆమె మోకరించి "మహారాజా! మా అన్నను క్షమించండి" అని వేడుకుంది. మహారాజు పద్మావతిని ఎంతో ఆదరంగా లేవనెత్తి దగ్గరకు తీసుకున్నాడు. వారి వివాహం అయ్యాక బారాకాసుడికి మహా రాజంటే మరింత భయమేర్పడింది. పద్మావతి, ఖజానా దొంగ ఎవరో భర్తకి చెప్పేసి వుంటుందని అతడి భయం. గ్రాహే రాజని అతడికి ఆ తరవాత కూడా తెలియదు.

ఏ తప్పయినా చేస్తే 'గ్రాహి' వచ్చి చెప్పేస్తాడే మోనని బారాకాసుడు మరెప్పుడూ తప్పుడు పని చెయ్యలేదు.



for more books visit
www.greatertelugu.org

# కలసి వచ్చిన అదృష్టం!

రాఘవకు కొత్తగా పెళ్ళయింది. సంధ్యను క్రొత్త కాపురానికి తీసుకు వచ్చాడు. రాఘవకు చిన్న ఉద్యోగం వుంది అయినా ఆడబ్బును త్రాగుడు, దుబారా చేయటం అలవాటుగా మారింది. సంధ్య ఎంత చెప్పినా రాఘవ త్రాగుడు మానలేదు.

ఒక రోజు ఎదురింటి కనకం క్రొత్తగా చేయించిన నక్లెస్‌ను సంధ్యకు తెచ్చి చూపించింది. సంధ్య భర్తతో తనకు అలాంటి నక్లెస్ చేయించమని పట్టుబట్టింది. కాని సంధ్య మాట నెరవేరలేదు. ఒక సారి పొరుగూరిలో పెళ్ళికని రాఘవ, సంధ్య వెళ్ళాలనుకున్నారు. అయితే మెడ బోసుగా వుందని కనకం దగ్గర నక్లెస్ తెస్తానని భర్తతో చెప్పింది "ఎరువు సొమ్ము మనకు బరువు జాగ్రత్తగా తిరిగి ఇచ్చివేయి" అని చెప్పాడు. రాఘవ, సంధ్య పొరుగూరి పెళ్ళికి బయలుదేరారు. అప్పటికే చీకటి అవుతుంది. ఆదారిలో దొంగలబెడద అని ఇదివరకే విన్నారు. వాళ్ళు అలా అనుకోవటం తడవుగా ఒక బంది పోటు గుంపు వచ్చింది. రాఘవ, సంధ్యలను బెదిరిస్తూ "మర్యాదగా మీదగ్గర ఉన్న డబ్బు, నగలు ఇలా ఇవ్వండి లేకపోతే మీ ప్రాణాలు దక్కవు" అన్నారు. వెంటనే రాఘవ, సంధ్యల దగ్గరున్న డబ్బుతో పాటు కనకం నక్లెస్ కూడా తీసుకుపోయారు. ఇద్దరికి గుండె గుబేలుమంది. రాఘవ నక్లెస్ విషయంలో సంధ్యను మరీ తిట్టాడు. పెళ్ళికి వెళ్ళకుండా వెనుదిరిగారు.

సంధ్య కనకం దగ్గరకు వెళ్ళి జరిగినదంతా చెప్పింది. "కనకం నవ్వుకొని నీకు ఇచ్చింది గిల్టునగ. నేను నీకు ఒకటివ్వబోయి ఇంకొకటి ఇచ్చాను" అన్నది.

సంధ్య మనసు కుదుటపడింది. కాని ఈ విషయాన్ని భర్తతో చెప్పలేదు. కష్టకాలంలో వున్న రాఘవ అప్పటినుండి త్రాగటం మానివేసాడు పొదుపుగా వుంటూ ఆరునెలలు అయ్యేసరికి నక్లెస్ చేయించాడు. అప్పుడు గిల్టునగ విషయం చెప్పింది సంధ్య.

రాఘవకి పొదుపు విషయం తెలిసింది. పొదుపుగా వుంటే ఎంతటి కార్యాన్నైనా సాధించవచ్చు అని మనస్సులో అనుకున్నాడు. త్రాగుడు కూడా పూర్తిగా మర్చిపోయాడు.



for more books visit
www.greatertelugu.org



# దొంగ

ఒక నదీ తీరంలో గుణదత్తుడనే యోగి తన శిష్యులతో ఉంటున్నాడు. ఒక రోజున ఆయన మానవ సేవయే మాధవసేవ, అని శిష్యులకు బోధిస్తుండగా అక్కడికో మనిషి వచ్చాడు. వాడు నల్లగా, ఎత్తుగా, బలిష్టంగా ఉన్నాడు. వాడి బుర్ర మీసాలు చూస్తే ఎవరికైనా భయం పుడుతుంది. తన పేరు భీమన్న అనీ, బందిపోటు దొంగతనాలు చేస్తుంటాననీ వాడు యోగికి చెప్పాడు.

భీమన్న పేరు వింటూనే శిష్యులందరూ వణికి పోయారు. బందిపోటు భీమన్న చాలా ఘోరాలు చేసి పచ్చినెత్తురు తాగేక సాయి వడన్న పేరు తెచ్చుకున్నాడు. వాడిని పట్టి బంధించిన వారికి లక్ష రూపాయల బహుమానాన్ని కూడా ప్రకటించాడు రాజు. యోగి వాడిని ప్రశాంతంగా పలకరించి వచ్చిన పనేమిటినడిగాడు. నాకు జీవితమంట్టే విరక్తి కలిగింది. నేను చేసిన తప్పులు నన్ను పిశాచాల్లా వెంటాడుతున్నాయి. తమరు నాకు జ్ఞానబోధచేసి సన్మార్గంలో పెట్టండి నా పాపాలు కడిగే మార్గం చెప్పండి అన్నాడు దొంగ భీమన్న.

అయితే నీవు రాజును కలుసుకో. నేను నిన్ను పట్టుకున్నానని చెప్పు. ఆయనకు లొంగి పోయి ఆయన ఇచ్చే శిక్షను సంతోషంగా స్వీకరించు. రాజునాకు లక్షరూపాయల బహుమతిని పంపించేక కొంతకాలంపాటు నేను నా ఆశ్రమాన్ని వృద్ధి పరచుకొని నీ వద్దకు వస్తాను అన్నాడు యోగి. సరేనని భీమన్న వెళ్ళిపోయాడు. అప్పుడు శిష్యులందరూ స్వామీ! వీడు మహా పాపి. మీరు వీడితో మర్యాదగా మాట్లాడటం మాకెంతో ఆశ్చర్యంగా ఉంది. వీడి కారణంగా వచ్చిన డబ్బు మనకు వద్దు. వీడిని మీరు ఎప్పటికీ శిష్యుడిగా స్వీకరించడానికి వీల్లేదు అన్నారు.

యోగి నవ్వి వారికొక మామిడి టెంక నిచ్చి దాన్ని భూమిలో పాటి పెట్టమన్నాడు. వారి మాటలకు మాత్రం సమాధాన మివ్వలేదు. ఆ తర్వాత భీమన్న

నిజంగానే రాజుకు లొంగిపోయాడు. రాజు వాడిని కారాగారంలో వేశాడు. గుణదత్తుడి ఆశ్రమానికి లక్షరూపాయల బహుమానం వచ్చింది. అప్పుడు యోగి శిష్యులతో పాతిన టెంకను బయటికి తీయమన్నాడు. వాళ్ళు తీసి చూసి అది కుళ్ళివాసన వేస్తోందని అన్నారు. యోగి తిరిగి దానిని పాతి పెట్టమని చెప్పాడు. శిష్యులలాగే చేశారు.

నాలుగేళ్ళు గడిచాయి. గుణదత్తుడి ఆశ్రమం బాగా విస్తరించింది. ఒక రోజున ఆయన శిష్యులను పిలిచి, కొన్నేళ్ళ క్రితం నేను మిమ్మల్ని ఒక మామిడి టెంకను పాతి పెట్టమని ఇచ్చాను దాన్ని తీసుకొని రాగలరా? అన్నాడు.

అయ్యో! ఇంకా ఆ టెంక ఎక్కడుంద? అది మొక్కగా మొలిచి చెట్టుగా మారి ఈ ఏడాది పూత పట్టింది కూడా అన్నారు శిష్యులు. అయితే ఆ చెట్టు కాసిన పళ్ళను ఈఏడాది సుఖంగా తింటారా లేక కుళ్ళు టెంకలోంచి వచ్చిన చెట్టని దాన్నసహ్యించుకుంటారా? అనడిగాడు యోగి.

శిష్యులాశ్చర్యపడి, ఆ చెట్టు మన ఆశ్రమంలో ఒక భాగం. దాన్నెందుకసహ్యించుకుంటాం. ఏ చెట్టైనా కుళ్ళిన విత్తనంలోంచి రావాల్సిందే అన్నారు.

బందిపోటు భీమన్న కుళ్లిన మామిడి టెంక అనుకోండి. నాలుగేళ్ళ కారాగార వాసంలో వాడిలో మార్పు రాదంటారా? ఇంత మట్టి టెంక నుంచి ప్రయోజకరమైన మహా వృక్షాన్ని పుట్టిస్తే – మన ఆశ్రమం ఒక దొంగను మనిషిగా మార్చలేదా? మీ నిర్ణయం చెబితే–నేను వెళ్ళి భీమన్నాను మన ఆశ్రమానికి పిల్చుకుని వస్తాను అన్నాడు యోగి.

శిష్యులకు తమ తప్పు తెలిసింది. వాళ్ళు తలలు పంచుకుని భీమన్నను తమతోపాటతు ఉండనివ్వటానికి ఒప్పుకున్నారు. భీమన్న గుణ దత్తుడి ఆశ్రమంలో చేరి భక్తి మార్గాన్ని ఆశ్రయించి మంచి వాడై భక్త భీమన్నగా పేరుగాం



for more books visit
www.greatertelugu.org



# ముని ఇచ్చిన మణి!

కొండగుహల వద్ద మహిమగల సాధువులు వుంటూ వుంటారని విన్న గోపన్న వారిని చూడటానికి బయలుదేరాడు. ఎన్ని గుహలు చూసినా ఎంత దూరము వెళ్లినా అతనికి మునులు ఎవ్వరు కనపడలేదు. వెదకి వెదకి విసిగిన గోపన్న తన చివరి ప్రయత్నంగా ఒక నది ఒడ్డు నగల గుహ దగ్గరకు చేరుకున్నాడు. అక్కడ ఒక ముని అతనికి కనుపించాడు.

ఆ సమయంలో ఆయన కండ్లు మూసుకుని ధ్యానంలో వున్నాడు. అతని సమీపంలో ఒక పాము తిరుగుతూ వుండటం చూసి గోపన్న అక్కడ వున్న ఒక కఱ్ఱతో ఆ పామును కొట్టి చంపాడు. ఈ శబ్దానికి ధ్యాన భంగమై ముని కండ్లు విప్పి చూశాడు. జరిగిన విషయం గ్రహించాడు. "నాయనా! తపోబలం వున్న నాకు ఏ జంతువులు అపకారం చెయ్యలేవు. నీకు తెలియక నన్ను రక్షించాలని ఈ పామును చంపావు. సంతోషంగా వుంది.

మొదట్లో నేను ఒక మణిని మా గురువుగారి వద్ద సంపాదించాను. అది దగ్గర వుంటే పాములు వానికి హాని కలిగించలేవు. అంతేకాదు.... ఎవరిని పాము కరచినా ఆ కరచినచోట ఈ మణిని వుంచితేచాలు. ఆ వ్యక్తికి చావు తప్పుతుంది. నేను తపశ్శక్తి సంపాదించాను కనుక నాకు ఈమణితో సంబంధం లేదు. నీవు నన్ను కాపాడబోయినందుకు సంతోషిస్తూ ఈ మణిని నీకు కానుకగా ఇస్తున్నాను. స్వీకరించు... అని ఒక మణిని యిచ్చాడు. ఆ మునికి నమస్కరించి ఆ మణితో గోపన్న ఇంటికి వెళ్లాడు. అది మొదలుకుని తన వద్ద మణి వున్నది కదా అనే ధైర్యంతో గోపన్న వెతికి వెతికి మరీ పాముల్ని చంపేవాడు. పాములు కరచిన వారిని మణి మహిమవల్ల కాపాడేవాడు. దానివల్ల చావు తప్పిన వారు కృతజ్ఞతా పూర్వకంగా అతనికి ధన, కానుక వస్తువాహనాలు సమర్పించేవారు. కొన్నాళ్లకు

గోపన్న ఆ ప్రాంతంలో గొప్పధనికులలో ఒకడైనాడు. అతను మాత్రం పాముల్ని చంపటం మానలేదు. తమ ప్రాంతంలో పుట్టల్నికూడా త్రవ్వించి పాములను వేటాడేవాడు. ఇతని చర్యవల్ల ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పాములు నశించి పోయాయి. కొన్నాళ్ళ తరువాత గోపన్నకి ఒక వింత వ్యాధిసోకింది. అతని చర్మం ముడతలు పడి శరీరం మీద అక్కడక్కడ మచ్చలు ఏర్పడసాగాయి. శరీరంలో శక్తి సన్నగిల్లసాగింది. బాగా ధనం వున్న వాడు కనుక గొప్ప వైద్యుని దగ్గరకు చికిత్స కోసం వెళ్లాడు. ఆ వైద్యుడు "గోపన్న గారూ! మీ చర్మ రోగానికి మా వద్ద మందులు లేవు. కానీ నాగుపాము విషంతో మందు తయారుచేయవచ్చు. నాకు నాగు పాము విషము కావాలి" అన్నాడు.

ఒస్.... అదెంతపని అని గోపన్న పాముల కోసం గాలించసాగాడు. పాములనన్నింటిని వెతికి మరీ చంపడంవల్ల ఎంతవెదికినా పాములు దొరకలేదు గోపన్నకి. అయ్యో! రోగులకు పాము విషం పని చేస్తుందట. నేను చేసిన పని వల్ల చాలా మందికి సమయానికి వైద్యం అంది వుండదు. ఎంత పొరపాటు చేశాను. అని పశ్చాత్తాపము చెందాడు. చాలా దూర ప్రాంతము వెళ్లి అతి కష్టము మీద నాగు పామును మణిసాయం వల్ల పట్టుకుని దాని విషం సంపాదించాడు. వైద్యం చేయించుకుని తన రోగాన్ని పోగొట్టుకున్నాడు. సృష్టిలో అన్నీ ఉపయోగపడేవే అన్న సత్యాన్ని ప్రత్యక్షంగా గ్రహించిన గోపన్న ఆనాటి నుండి పాములను వేటాడటం మానుకున్నాడు.





# నిజాయితీకి విలువ !

సీతారామపురం గ్రామము ప్రక్కగా వేగావతి అనే నదీ ప్రవాహం ఉన్నది. ఆ నదిని దాటుకుంటూ ఆవలి ఒడ్డుకు చేరుకొని పగలంతా కూలి పనులు చేసుకుంటూ రంగయ్య, వెంకయ్య అనే స్నేహితులు సీతారామపురం చేరుకొనేవారు. ఒకరోజు వేగావతి నది ఒడ్డున నగల మూట దొరికింది వెంకయ్య, రంగయ్యలకు. రంగయ్య మనస్సులో చెడు బుద్ధి పుట్టి ఈ నగల మూటను మనం సమానంగా పంచుకొని ధనవంతులుగా మారిపోదాం అని అన్నాడు. అందుకు వెంకయ్య "వద్దు, ఈ మూటను పోలీసులకు అప్పజెప్పి నిజాయితీగా ఈ బంగారపు నగల మూటను పోగొట్టుకున్నవారికి అప్పజెప్పుదాం" అన్నాడు. అందుకు రంగయ్య ఓ అలాగేనంటూ ఈ రాత్రికి నీ దగ్గరే ఉంచు వేకువనే పోలీసులుకు అప్పజెప్పుదాం" అన్నాడు. అందుకు రంగయ్య ఓ అలాగేనంటూ ఈ రాత్రికి నీ దగ్గరే ఉంచు వేకువనే పోలీసులుకు అప్పజెప్పుదాం అంటూ అయిష్టముగా కపట ఆలోచనతో అన్నాడు.

చీకటి పడగానే అందరూ నిద్రలో జారుకున్న వేళలో అర్ధరాత్రి రంగయ్య, వెంకయ్య దగ్గర ఉండే మూటను దొంగిలించి వెంకయ్యను చంపి ఆ ధనాన్ని తనకే సొంతం చేసుకోవాలని ఆలోచించాడు. వెంకయ్య, రంగయ్య దుర్బుద్ధిని ముందుగానే పసిగట్టి మంచముపై దిండులును, వస్త్రాలు కుప్పగా వేసి దానిపై దుప్పటిని కప్పి తను ఒక మూలన దాగున్నాడు. వెంకయ్య ఊహించినట్లే రంగయ్య పెట్టెలోగల నగల మూటను తీసి పెద్ద రాయిని తీసుకొని మంచముపై ఉన్నది వెంకయ్యే అని పొరబడి బండరాయిని వేసాడు. వెనుక చాటునే వెంకయ్య, రంగయ్యను పట్టుకొని దొంగ, దొంగ అని అరవగానే అందరూ చుట్టిముట్టి పట్టుకొని రంగయ్యను పంచాయితీ చెట్టుకి కట్టేసారు.

పంచాయితీ సర్పంచ్ రంగయ్యకు వందకొరడా దెబ్బలు కొట్టాలని తీర్పు చెప్పాడు. అందుకు వెంకయ్య జాలిపడి శిక్షను ఆపాడు. "చూడు రంగయ్యా!

for more books visit
www.greatertelugu.org

నిజాయితీకి గల విలువ ఎంతో గొప్పది. అవినీతికి విలువ కొరడా దెబ్బలే కాదు. అందరూ ఛీ! అని ఊయడమే. నీవు నన్ను చంపాలనుకున్నావు. నీవు బ్రతికి ఉన్నా చనిపోయినవాడితో సమానం. పోగొట్టుకున్నవారికి ఈ బంగారపు నగలు యిచ్చిన నా నిజాయితీకి విలువ చూసావా! నాలుగు తులాల బంగారపు నగలు సంపాదించా అని ఛీ ఛీ! అంటూ అక్కడి నుంచి ఇంటికి సాగాడు వెంకయ్య.







# ఆసక్తి!

వేమవరం గ్రామం నందుగల "ద్వారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" ఎంతో పేరెన్నికగన్నది. ఆ పాఠశాలలోనే బబ్లూ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. ఆ రోజు..... బబ్లూ వాళ్ళకు అర్ధ వార్షిక పరీక్షలయొక్క మార్కుల జాబితాను ఇచ్చారు. తనకు వచ్చిన మార్కులు చూడగానే బబ్లూ మనసంతా ఆందోళనతో నిండిపోయింది. అన్నిట్లోనూ తక్కువ మార్కులే వచ్చాయి. గత త్రైమాసిక పరీక్షల్లోనూ ఇంచుమించు ఇవే మార్కులు వచ్చినందుకు, తన తండ్రిచేత గట్టిగా మందలింపబడటం, అతని మనోఫలకంనుండి ఇంకా చెరిగిపోలేదు.

తన తండ్రికి ఇప్పుడు మార్కుల జాబితాను చూపించాలన్న నిజం గుర్తుకు రావటంతో, అతనిలో భయం చోటు చేసుకుంది. కానీ.... చూపించక తప్పదు కదా! లోలోన భయపడుతూనే తండ్రికి మార్కుల జాబితాను చూపించాడు. కొడుకుయొక్క ప్రగతిని చూసిన సీతా రామయ్యకి కోపం నసాళానికంటింది. కానీ, "కొడుకుని క్రమ శిక్షణలో పెట్టదలచిన తండ్రి, వాడిని ఐదేళ్ళ ప్రాయంవరకు గారాబంచేసి, పదేళ్ళ ప్రాయంవరకు దండించి, అటు పిమ్మట స్నేహితునిగా వ్యవహరించాలన్న వాస్తవం గుర్తుకువచ్చి ఆలోచనలోపడ్డాడు.

ఇప్పుడు బబ్లూని దండిస్తే వాడు మొండిగా మారవచ్చు. అంతేగాక వాడు ఇప్పుడిప్పుడే కౌమారంలోకి ప్రవేశించాడు. కావున వాడితో జాగ్రత్తగా వ్యవహరించాలని నిశ్చయించుకొని "చూడు బబ్లూ! గతంలోకూడా నీకు ఇవే మార్కులు వచ్చాయి. ఇలా చదువులో వెనకబడితే నీ భవిష్యత్తు అందంగా తీర్చిదిద్దబడటం సాధ్యపడదు కదా!" అని సౌమ్యంగా పలికాడు సీతారామయ్య. "జౌనని" మౌనంగా తలాడించాడు బబ్లూ. "అలాంటప్పుడు నువ్వు చదువులో ఎందుకు వెనుకబడుతున్నావు?" తండ్రి స్వరంలో తనూ హించిన కాఠిన్యం స్థానే, సౌమ్యం కనిపించగానే బబ్లూలో కొంచెం ధైర్యం వచ్చింది.

for more books visit
www.greatertelugu.org

"అదేమిటో నాన్నగారూ! ఈ మధ్య నాకు చదువుపట్ల ఆసక్తి కలుగుటలేదు" అని నిరాసక్తంగా బదులిచ్చాడు బబ్లూ. ఒక్కక్షణం ఆలోచనలో పడిన సీతారామయ్య "సరే! ప్రస్తుతం నువ్వు ఖాళీగానే ఉన్నావు కదా! సరదాగా అలా బయటకు వెళ్దాంపద" అని చెప్పి, తన స్నేహితుడైన ఒక వడ్రంగి దుకాణానికి తీసుకొని వెళ్ళాడు.

వారు వెళ్ళేసరికి గోవిందు అనబడే అతను, కుర్చీలు తయారు చేస్తున్నాడు. వారిని సాదరంగా ఆహ్వానించి..... "ఏంటి సీతారామయ్య! ఏదైనా పనిమీద వచ్చారా?" అని కుశల ప్రశ్నల అయ్యాక ప్రశ్నించాడు గోవిందు.

"అఁ... ఏమీ లేదు గోవిందు! మావాడి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించబోతున్నారట. అందు నిమిత్తం ఒక నమునా తయారీకై చెక్కలు అవసరమయ్యాయి. వాటిని తీసుకుందామని ఇలా వచ్చాను." "పది నిమిషాల్లో ఇచ్చేస్తానుండు" అని చెక్కలు కొయ్యటానికి సంసిద్ధుడయ్యాడు.

"ఒక్క నిముషం గోవిందు! మా వాడు చెక్కలు కొయ్యాలని ఎప్పట్నుంచో ఉబలాట పడుతున్నాడు. ఒక్కసారి వాడి చేతికి రంపాన్ని ఇవ్వు" అని స్నేహితుడ్ని కోరాడు సీతారామయ్య.

మొదట, బబ్లూ చెయ్యి కోసుకుంటాడని నిరాకరించినా, స్నేహితుడు బలవంతం చెయ్యటంతో బబ్లూ చేతికి రంపాన్నందించాడు. ఊహించకుండా తన కోరిక తీరబోతుండటంతో బబ్లూ ఎగిరి గంతేశాడు.

కానీ, అతనుత్సాహం ఎంతోసేపు నిలువలేదు. అతనికి కొయ్యటం కుదర్లేదు. కోద్దామని ప్రయత్నిస్తుంటే రంపం పక్కకు తిరగటమో, చెక్కను అనుకున్న విధంగా కొయ్యలేకపోవటమో జరిగింది. ఎట్టకేలకు అతి కష్టం మీద వంకరటింకరగా చెక్కను కొయ్య గలిగాడు బబ్లూ. ఇలా ఐతే ఆలస్యం అవుతుందని చెప్పి "గోవిందు! ఇక నువ్వు త్వరగా పని పూర్తి చెయ్యివోయ్!" అని అన్నాడు సీతారామయ్య. గోవిందు చకచకా ఐదు నిముషాల్లో వారు కోరిన విధంగా చెక్కలు కోసి ఇచ్చాడు.





"ఇంత త్వరగా ఎలా కొయ్యగలిగావు గోవిందు?" ఆశ్చర్యంతో ప్రశ్నించాడు సీతా రామయ్య. "అంతా అనుభవంయొక్క మహిమ సీతా రామయ్యా! పని నేర్చుకునే క్రొత్తలో, నేనూ సరిగ్గా కొయ్యగలిగేవాడిని కాదు, ఏ పనినీ సరిగ్గా నిర్వర్తించేవాడిని కాదు. క్రమేణా పనిపట్ల ఆసక్తిని పెంపొందించుకోవటం చేత, ఈ వృత్తి చాలా తేలికగా అబ్బింది. ఏ రంగంలో రాణించాలన్నా దానిపట్ల ఆసక్తిని పెంపొందించుకోవటం ముఖ్యమని భావిస్తాను" అని స్పష్టం చేశాడు.

వచ్చిన పని ముగియటంతో, ఇంటి ముఖం పట్టారు తండ్రీకొడుకులు. దారిలో సీతారామయ్య కొడుకునుద్దేశించి "చూశావుగా బబ్లూ! ఆసక్తి అనేది ఉండాలేగానీ, విజయం మన సొంత మౌతుందనుటకు నా స్నేహితుడు గోవిందే గొప్ప ఉదాహరణ!

కొన్ని విషయాలు జీవితంలో చాలా అవసరమైనవి. వాటిపట్ల ఆసక్తి కలుగకపోయినా, మనమే వాటి పట్ల ఇష్టాన్ని పెంచుకోవాలి" అని ముగించాడు.

బబ్లూకి తండ్రి చెప్పిన విషయం క్రమ క్రమంగా అవగతమవ్వసాగింది. సీతారామయ్య వేసిన బాణం ఎక్కడ వెయ్యాలనుకున్నాడో అక్కడ సూటిగా వెళ్ళి తగిలింది.

అటు తర్వాత బబ్లూ చదువు విషయమై, అతను బాధపడిన దాఖలాలు లేవు.

for more books visit
www.greatertelugu.org